తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

మంగళవారం డిసెంబర్ 23 2025 | సంపుటి :03 | సంచిక :172 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం: గురుదేవ్

బెంగళూరు: ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ధ్యానానికి గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో 150 దేశాల నుంచి 12.1 మిలియన్ల మంది పాల్గొన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో కలిసి గ్యాలప్ కీలకమైన వెల్‌బీయింగ్ అధ్యయనాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా గురుదేవ్ మాట్లాడుతూ.. "మనలో ప్రతి ఒక్కరం ధ్యానానికి రాయబారిగా మారి, మరింత అందమైన, ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం. చివరకి మనకు ఉన్నది ఇదొక్క గ్రహమే కదా" అని పేర్కొన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం.. సమాజంలో పెరుగుతోన్న ఒత్తిడి, ఘర్షణలు, మానసిక ఆరోగ్య సవాళ్ల మధ్య శాంతి, అంతర్గత బలాన్ని అన్వేషిస్తున్న ప్రపంచ ధోరణిని ప్రతిబింబించింది. బాల్య దశలో ప్రేమ, కరుణ, అవగాహన, ఏకాగ్రత వంటి గుణాలతో మనం సహజంగానే అనుసంధానమై ఉంటామని గురుదేవ్ వివరించారు. ఆ స్థితిలో ఉండకుండా మనల్ని అడ్డుకునే పరిస్థితులను వదిలేయడమే ధ్యానం అన్నారు. మానసిక శ్రేయస్సు, సామజిక సమన్వయంలో ధ్యానం పాత్రను చాటిచెప్పేలా ఐరాస సాధారణ సభ 2024లో ప్రపంచ ధ్యాన ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2024లో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని వార్షిక కార్యక్రమంగా అధికారికంగా ఆమోదించింది. ఈ ఏడాది వేడుకలు న్యూయార్క్ నగరంలోని ఐక్యరాజ్యసమితి ట్రస్టీషిప్ కౌన్సిల్‌లో జరిగాయి.

పేజి 2లో



## రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన వాజ్‌పేయి: రామ్మోహన్‌నాయుడు

భీమవరం: దేశ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శ్రీకారం చుట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కాంగ్రెసేతర ప్రధానిగా అందరూ మెచ్చిన నాయకుడు ఆయనని కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ర్యాలీలో రామ్మోహన్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరముంది. రాజకీయాలంటే కేవలం అధికారం సంపాదించుకోవడమే కాదని ఆయన చాటిచెప్పారు.

పేజి 2లో



## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు



2లో

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

## హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం



హైదరాబాద్,డిసెంబరు 22(ఆర్ఎన్ఎ): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## కత్తితో దాడి.. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన సీఐ



2లో

## ఏపీలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలు: మంత్రి సత్యకుమార్



అమరావతి: రాష్ట్రంలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో కొత్తగా టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

2లో

## కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి.. రూ. లక్షల కోట్ల అప్పులు: మంత్రి ఉత్తమ్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు.

పేజి 2లో

## బీఆర్ఎస్‌కు కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలింది: మంత్రి జూపల్లి

- బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు: బీఆర్ఎస్ పార్టీకి కండలు కరిగిపోయి కేవలం తోలు మాత్రమే మిగిలిందని, ఆ పార్టీ బాగా బలహీనపడిందని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.
- కేసీఆర్ పర్యటన ఉద్దేశం: పాలమూరు ప్రాజెక్టు సమస్యల కోసం కాకుండా, కేవలం తన పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవడానికే కేసీఆర్ బయటకు వచ్చారని ఆయన అన్నారు.



హైదరాబాద్: రెండేళ్ల తర్వాత అధికారంలోకి రాగానే తోలు తీస్తానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెబుతున్నారని.. ఆ పార్టీకి కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలిఉందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ బలహీనపడిందని.. పార్టీ ప్రతిష్ఠ కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని చెప్పారు. గాంధీభవన్‌లో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి జూపల్లి మీడియాతో మాట్లాడారు.

2లో

## అమరావతి క్వాంటం వ్యాలీ భవనాలకు నిధుల కేటాయింపు

క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి రూ. 103.96 కోట్లు
రాజధానిని వరద ముంపు నుండి తప్పించేందుకు డిజైన్లు
శాఖమూరులో ఆయుష్ యూనివర్సిటీకి భూమి కేటాయింపు
జరీబు భూముల సమస్య పరిష్కారానికి రాష్ట్ర స్థాయి కమిటీ



2లో

## యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

- పార్టీ ఆవిర్భావ లక్ష్యం: యువతకు ఒక సరైన రాజకీయ వేదికను అందించాలనే ఉద్దేశంతోనే తాను 'జనసేన' పార్టీని స్థాపించానని పవన్ కల్యాణ్ తెలిపారు.
- సిద్ధాంతం ప్రాముఖ్యత: ఐడియాలజీ (సిద్ధాంతం) సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, గతంలో సిద్ధాంతాలను నమ్మి నక్సల్స్ బాట పట్టిన వేలాది మంది యువత ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.

2లో



# బతికుండగానే.. తల్లి మృతి చెందినట్లు తప్పుడు ధ్రువీకరణ



**ఆమె పేరిట ఉన్న ఆస్తిని విక్రయించిన కుమారుడు**

**రిజిస్ట్రేషన్ రద్దు చేయించిన ఒంగోలు ఆర్డీవో**

ఒంగోలు కలెక్టరేట్: కన్న తల్లి బతికున్నా మృతి చెందినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఆమె పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని కుమారుడు ఇతరులకు విక్రయించగా.. ఆర్డీవో విచారించి ఆ తల్లికి న్యాయం చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం కొమ్మవరం గ్రామానికి చెందిన విప్పల రమాదేవి(83)కి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. తన పోషణ గురించి కుటుంబ సభ్యులు పట్టించుకోకపోవడంతో గుంటూరులోని వృద్ధాశ్రమంలో ఉంటున్నారు. ఆమెకు తన భర్త రిజిస్ట్రార్ సెటిల్‌మెంట్ ద్వారా 1995లో స్వగ్రామంలోనే సర్వే నం.155/1లో 1.96 ఎకరాల వ్యవసాయ భూమి వచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు వెబ్‌ల్యాండ్‌లో ఆమె పేరిట నమోదు చేశారు. ఆ తర్వాత ఆమె కుమారుడు వేణుగోపాల్‌రెడ్డి భూమిని అక్రమంగా పొందాలన్న ఉద్దేశంతో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తల్లి మృతి చెందినట్లు ధ్రువీకరణ పత్రం సృష్టించి సదరు భూమిని ఆయన పేరు మీద మార్చుకున్నాడు. అనంతరం ఆ భూమిని 2024లో సోము చిననాగిరెడ్డి అనే వ్యక్తికి విక్రయించాడు. దీనిపై బాధితురాలు రమాదేవి ఇటీవల ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నకు ఫిర్యాదు చేశారు.

ఇరుపార్టీలకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టగా ఇరువురూ వాస్తవాన్ని అంగీకరించడంతో విక్రయ దస్తావేజును రద్దు చేయాలని దర్శి సబ్ రిజిస్ట్రార్‌కు ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు వెబ్‌ల్యాండ్‌లో రమాదేవి పేరు తిరిగి నమోదు చేయాలని ఆర్డీవో ఆదేశించారు. సీనియర్ సిటిజన్ చట్ట ప్రకారం సంరక్షణ నిమిత్తం ప్రతి నెలా రూ.15 వేలను కుమారుడు ఆమెకు చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. భూమి అక్రమ విక్రయానికి సంబంధించి అప్పట్లో సహకరించిన తహసీల్దార్, వీఆర్వోలపై చర్యలతోపాటు రమాదేవి బతికి ఉండగానే మరణించినట్లు ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యల నిమిత్తం కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఆర్డీవో లక్ష్మీప్రసన్న తెలిపారు.

# విశాఖలో 189 టన్నుల పశు మాంసం పూడ్చివేత

ఆనందపురం: గోవులను వధించి.. ఆ మాంసాన్ని అక్రమంగా విదేశాలకు ఎగుమతి చేస్తున్న అంతర్జాతీయ రాకెట్‌ను విశాఖపట్నం సిటీ పోలీసులు ఛేదించారు. మొత్తం 189



టన్నుల మాంసాన్ని సీజ్ చేసి, కీలక నిందితులను అరెస్టు చేసినట్లు విశాఖ-1 డీసీపీ మణికంఠ మీడియాకు వెల్లడించారు. దేశవ్యాప్తంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ప్రధాన పోర్టుల్లో తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో, పశుసంవర్ధకశాఖకు అందిన ఫిర్యాదుల మేరకు రాష్ట్ర విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆనందపురం పరిధిలోని శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్‌లో తనిఖీలు నిర్వహించారు. అక్కడ విదేశాలకు ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉంచిన మాంసంపై అనుమానం రావడంతో.. శాంపిల్స్‌ను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపారు. ఈ పరీక్షల్లో ఆవు మాంసం, ఎద్దు మాంసం, గేదెమాంసం ఉన్నట్లు తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రధాన నిందితుడైన ఫర్హాన్‌ను అరెస్టు చేశారు. విచారణలో ఇదో పెద్ద రాకెట్ అని తేలడంతో, ప్రధాన సరఫరాదారులైన మన్సూర్ అలీని మహారాష్ట్రలోని లోనావాలో, రషీద్ ఖురేషిని ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో అరెస్టు చేశారు. తప్పుడు ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులు, హెల్త్ సర్టిఫికెట్లు తయారు చేసి.. విశాఖపట్నం పోర్టు ద్వారా అక్రమంగా పశు మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు విచారణలో నిందితులు అంగీకరించారు. మిగతా ఆరుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. సీజ్ చేసిన మాంసాన్ని పూడ్చేందుకు కోర్టు అనుమతించడంతో.. జీవీఎంసీ, కాలుష్య నియంత్రణ మండలి, పశుసంరక్షణ శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో 189 టన్నుల మాంసాన్ని పూడ్చిపెట్టినట్లు డీసీపీ తెలిపారు.

# రాయదుర్గం కో లివింగ్ హాస్టల్‌లో డ్రగ్స్ దందా



హైదరాబాద్: రాయదుర్గం పరిధిలోని కో లివింగ్ హాస్టల్‌లో డ్రగ్స్ దందా మరోసారి వెలుగు చూసింది. స్థానిక అంజయ్య నగర్‌లోని కో లివ్ గెర్నట్ పీజీలో డ్రగ్స్ దందా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులు, డ్రగ్స్‌ను వినియోగిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి 12 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల ఓజీ కుష్, 6 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సరఫరాదారులను ఏపీకి చెందిన డ్రగ్ పెడ్లర్లు వంశీ దిలీప్, బాల ప్రకాశ్‌గా, వినియోగదారులను హైదరాబాద్‌కు చెందిన మణికంఠ, రోహిత్, తరుణ్‌గా గుర్తించారు. వారికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించిన ఎస్‌వోటీ పోలీసులు.. నిందితులను రాయదుర్గం పోలీసులకు అప్పగించారు.

# కత్తితో దాడి.. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన సీఐ

**మొదటి పేజీ తరువాయి**

కమలానగర్: అనంతపురంలో సీఐపై కత్తితో దాడి చేసిన దేవరకొండ అజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం రాత్రి మద్యం మత్తులో నిందితుడు అజయ్.. రాజా అనే యువకుడిపై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదుతో సోమవారం ఉదయం ఆకుతోటపల్లి సమీపంలో ఇద్దరు కానిస్టేబుళ్లు ఆటో డ్రైవర్‌తో కలిసి నిందితుడు అజయ్‌ను పట్టుకునేందుకు వెళ్లారు. ఈ క్రమంలో అతడు పోలీసులపైనా దాడికి తెగబడ్డాడు. పోలీసులు తప్పించుకోగా ఆటో డ్రైవర్ బాబాకు గాయాలయ్యాయి. దీంతో రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు వెళ్లగా..అతడిపైనా నిందితుడు దాడి చేశాడు. దీంతో సీఐ ఎడమ భుజంపై గాయమైంది. ఈ క్రమంలో నిందితుడి మోకాలిపై సీఐ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగానే కాల్పులు జరపాల్సి వచ్చిందని సీఐ శ్రీకాంత్ వివరించారు. ప్రస్తుతం అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రిలో వీరంతా చికిత్స పొందుతున్నారు.

# కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి.. రూ. లక్షల కోట్ల అప్పులు: మంత్రి ఉత్తమ్

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు.

పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా? కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారు" అని ఉత్తమ్ విమర్శించారు.

# బీఆర్ఎస్‌కు కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలింది: మంత్రి జూపల్లి

**మొదటి పేజీ తరువాయి**

"పాలమూరు ప్రాజెక్టు సమస్య గురించి కాదు.. పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ బయటకు వచ్చారు. ఆ ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పూర్తిచేస్తానని గతంలో ఆయన చెప్పారు. పదేళ్లు పాలించి.. రూ.8 లక్షల కోట్ల అప్పు చేసినా ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాన కాలువలు కూడా పూర్తిచేయలేదు. 2023 ఎన్నికల సమయంలో ఒక మోటార్ ఆన్‌చేసి పాలమూరు ప్రాజెక్టు జాతికి అంకితమన్నారు. నీటి కేటాయింపులు, అనుమతులు లేకుండా ఆ పని చేశారు.

ఈ ప్రాజెక్టు పూర్తికావాలంటే మరో రూ.40-రూ.50వేల కోట్లు కావాలి. పర్యావరణ అనుమతులు తీసుకుంటే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉంటుంది. సాగుకు కాదు.. తాగునీటి కోసమని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పనులు మొదలుపెట్టవచ్చని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇరు రాష్ట్రాలకు కలిపి 811 టీఎంసీలు అని విభజన చట్టంలో ఉంది. నదీ పరివాహక ప్రాంతం ఉన్నంత మేరకు నీటి కేటాయింపులు జరగాలి. రాష్ట్రానికి 299 టీఎంసీలు చాలు.. 512 టీఎంసీలు ఏపీ వాడుకోవాలని పదేళ్లు వదిలేశారు" అని జూపల్లి విమర్శించారు.

ఆ రెండు పార్టీలు కలిసి పనిచేశాయి

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, భాజపా కలిసి పనిచేశాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా వారికి రాలేదని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు రెఫరెండం అని ఇటీవల కేటీఆర్ చెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపణలు తప్పు అని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.

# యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

**మొదటి పేజీ తరువాయి**

మంగళగిరి: యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు.

# ఏపీలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలు: మంత్రి సత్యకుమార్

**మొదటి పేజీ తరువాయి**




దీని ద్వారా గర్భస్థ శిశువుల్లో లోపాలు గుర్తించే అవకాశం కలుగుతుందన్నారు. " ఒక్కో టిఫా స్కానింగ్ యంత్రానికి రూ.30.48 లక్షల వ్యయం అవుతోంది. పార్వతీపురం, అనకాపల్లి, నర్సీపట్నం, తుని, నందిగామ, ఒంగోలు, తెనాలి ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నాం. జనవరి నుంచి గర్భిణిలకు పూర్తి స్థాయిలో స్కానింగ్ సేవలు అందిస్తాం" అని సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన వాజ్‌పేయీ: రామ్మోహన్‌నాయుడు

**మొదటి పేజీ తరువాయి**

ప్రజలకు నిరంతరం సేవ చేయాలని చెప్పి.. చేసి చూపించిన వ్యక్తి వాజ్‌పేయీ. అందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తే మంచి సేవ చేయొచ్చని నిరూపించిన నేత ఆయన. అణు పరీక్షలు చేస్తే భారత్‌పై ఆంక్షలు విధిస్తామని ఇతర దేశాలు హెచ్చరించినా ధైర్యంగా నిలబడ్డారు. మా దేశానికి ఏం కావాలో మేం నిర్ణయించుకోగలమని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను పెట్టిన ఘనత ఆయనది. దేశంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా అక్కడ కూడా అభివృద్ధి చేశారు. చంద్రయాన్‌కు వాజ్‌పేయీనే పునాది వేశారు. ఆయనతో సీఎం చంద్రబాబుకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. రోడ్లు, ఐటీ రంగాల్లో అప్పట్లో వీరిద్దరూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా ఈనెల 25న అమరావతిలో ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించనున్నారు" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం: గురుదేవ్

**మొదటి పేజీ తరువాయి**

అక్కడ దౌత్యవేత్తలు, ఉన్నతాధికారులు గురుదేవ్ నేతృత్వంలో జరిగిన ప్రత్యక్ష ధ్యానంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఈ సాధన భారత్‌లోని పలు నగరాలు, గ్రామాల నుంచి ఆఫ్రికా, యూరప్, ఆసియా, అమెరికాలు, ఆస్ట్రేలియా వరకు ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది.

ధ్యానం, ఊహ, విజువలైజేషన్ మధ్య తేడాను గురుదేవ్ స్పష్టంగా వివరించారు. "ధ్యానం పేరుతో మనం చాలా ఊహలు చేస్తుంటాం. అది మరింత శ్రమకు దారితీస్తుంది. చాలా యాప్‌లు ఊహించమంటాయి. కానీ, ఊహించడం ధ్యానం కాదు. దృష్టిని లోపలికి తీసుకురావడం సరే. కానీ ఉద్రిక్తత లేకుండా వదిలేయడమే అసలైన రహస్యం. ధ్యానం చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయి. కానీ, వాటి లక్ష్యం ఒక్కటే. నీకు నువ్వుగా ఉండటం. కేవలం ఉండటం మాత్రమే" అని గురుదేవ్ అన్నారు.

భారీ ర్యాలీలు లేదా ఉత్సవాల్లా కాకుండా ఈ కార్యక్రమం ప్రత్యేకత పంచుకున్న నిశ్శబ్దం, సామూహిక స్థిరత్వంలో ఉంది. 60కిపైగా దేశాల నుంచి విద్యార్థులు, రైతులు, ఖైదీలు వంటి విభిన్న వర్గాల ప్రజలను ఇది ఏకం చేసింది. ప్రపంచ ధ్యాన దినోత్సవానికి ముందుగా గ్యాలప్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కలిసి ప్రకటించిన ధ్యానం, వెల్‌బీయింగ్‌పై ప్రపంచంలోనే తొలిసారి నిర్వహిస్తున్న అధ్యయనం ఈ ఉద్యమానికి మరింత బలం చేకూర్చింది. ఈ సహకారంలో భాగంగా గ్యాలప్ వరల్డ్ పోల్‌లో ధ్యానానికి సంబంధించిన కొత్త ప్రశ్నలను చేర్చనుంది. దీని ద్వారా ధ్యానం భావోద్వేగ ఆరోగ్యం, జీవన మూల్యాంకనం, సామాజిక శ్రేయస్సుతో ఎలా సంబంధం కలిగి ఉందో డేటా ఆధారితంగా విశ్లేషించవచ్చు. ఇంత పెద్ద స్థాయిలో ఇలాంటి డేటాసెట్ ఇప్పటివరకు లేదు. గ్యాలప్ తాజా పరిశోధనల ప్రకారం.. ఒత్తిడి, ఆందోళన వంటి ప్రతికూల భావాలు ప్రపంచవ్యాప్తంగా ఇంకా అధిక స్థాయిలోనే ఉన్నాయి. ఇది మానసిక ఆరోగ్యానికి విస్తృతంగా అమలు చేయగల పరిష్కారాల అవసరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఐరాస వేదికపై గురుదేవ్ చెప్పినట్లుగా.. 'ధ్యానం ఇక విలాసం కాదుబీ అది ఒక అవసరం' అనే భావన ఇప్పుడు దౌత్య వేదికల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రతిధ్వనిస్తోంది'. ఈ అధ్యయనానికి సంబంధించిన ప్రపంచ స్థాయి ఫలితాలు 2026 డిసెంబరులో వెలువడనున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ప్రజా విధానాలు, విద్యా రంగం, ఉద్యోగ ప్రదేశాల్లో వెల్‌బీయింగ్ కార్యక్రమాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

**మొదటి పేజీ తరువాయి**

"కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలి" అని పవన్ పేర్కొన్నారు.ా

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ భవనాలకు నిధుల కేటాయింపు

**మొదటి పేజీ తరువాయి**

అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 103.96 కోట్లు కేటాయించిందని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశం నిర్ణయాలను ఆయన వెల్లడించారు. క్వాంటం పరికరాలు రానున్న నేపథ్యంలో 43 వేల చదరపు అడుగుల్లో రెండు భవనాలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారుల నివాసాల ఇంటీరియర్ పనులకు రూ. 109 కోట్లు, సీఆర్డీఏ పాలనా వ్యయాలకు రూ. 100 కోట్లు కేటాయించామన్నారు. శాఖమూరులో ఆయుష్ యూనివర్సిటీకి 23.127 ఎకరాలను 60 ఏళ్ల పాటు నామమాత్రపు లీజుకు ఇచ్చామని, వారు రూ. 750 కోట్లు వెచ్చించనున్నారని తెలిపారు. రాజధానిని వరద ముంపు నుండి కాపాడేందుకు నెదర్లాండ్స్ సహకారంతో 6 రిజర్వాయర్లు, కెనాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదనపు వరద నీటి తరలింపునకు రూ. 443.76 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. జోన్ 8 అభివృద్ధి పనులకు రూ. 1,358 కోట్లు మంజూరు చేశామని, జరీబు భూములపై రైతుల అపోహలు తొలగించేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. 2014 నాటి శాటిలైట్ చిత్రాల ఆధారంగా జరీబు భూములపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.

# బీజేపీ ని భధ్లాము చెద్దామనుకునె వారు భంగపడక తప్పదు

**– వి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిపల్లి మాధవి**



**తెలుగు వెలుగు: వికారాబాద్, డిసెంబర్ – 22,** భారతీయ జనతాపార్టీని భధ్లాము చెద్దామనుకునె వారు ప్రత్యర్థి పార్టీల వారు కాదని స్వపక్షంలో నే ఉన్నారని త్వరలోనే వారు భంగపడక తప్పదని వికారాబాద్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిపల్లి మాధవి హెచ్చరించారు. సోమవారం తెలుగు వెలుగు ప్రతినిధి తో మాట్లాడుతూ... పార్టీలో ఉన్న క్రియాశీల నాయకుల, కార్యకర్తల ను పనిచేయనియ కుండా అడ్డుపడుతూ... పార్టీ కీ వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీనీ బలహీన పర్చాలానే ఉద్దేశంతో కొంతమంది, స్వార్థపరులు ఒత్తిడి చేసిన కారణంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును తప్పు దోవ పట్టించారని, జిల్లా అధ్యక్షులుగా ఉన్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తో రాజీనామ చేయించడం జరిగిందని అన్నారు. అందర్నీ కలుపుకొని కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉద్దేశంతో సీనియర్ నాయకులైన కరణం ప్రహ్లాద రావు ను జిల్లా కన్వీనర్ గా నియమించారు. అయినా కూడా వారు అందర్నీ కలుపుకోకుండా అందరికీ సమాచారాలు ఇవ్వకుండ రాష్ట్ర పార్టీ నియమించిన జిల్లా అధ్యక్షుని తో పాటు, జిల్లా కార్యవర్గాన్ని వ్యతిరేకిస్తూ ఉన్న వారితోనే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదివారం నాడు జిల్లాలో గెలుపొందిన వార్డు మెంబర్లు సర్పంచులు ఉపసర్పంచులకు భారతీయ జనతా పార్టీ తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కన్వీనర్ గా ఉన్న ప్రహల్లాద రావు, జిల్లా కార్యవర్గానికి సీనియర్ నాయకులకు, సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతవరకు సమంజసమని, ఈ విషయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రామ చెంద్రరావు దృష్టికి తీసుకు పోనున్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకొని సన్మాన కార్యక్రమం కు వెళ్లామని, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న తను పార్టీ ప్రోటోకాల్ ను ధిక్కరించి వేదికపైకి పిలవలేదని రాయపల్లి మాధవి ఆందోళన వెలిబుచ్చారు. నన్ను అవమానించింది సాధారణ కార్యకర్త కాదని, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ చర్యలకు పాల్పడడం భాద కల్గిస్తున్నదని, ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. తెలంగాణలో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుంటే వికారాబాద్ జిల్లాలో పార్టీ కోసం సమయం ఇచ్చే పని చేస్తామని ముందుకు వస్తే వారిని పక్కనపెట్టి తమ ఉనికే ఉండాలని భావించపరిచే, వారితో కార్యక్రమాన్ని నిర్వహించడం పార్టీ కీ నష్టమన్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే దళితులు, పేద బడుగు, బలహీన వర్గాలు ఏ విధంగా పార్టీ ని నమ్ముతారు అంటూ అక్రోషం వెళ్ళగక్కరు. ఇలాంటి ముఖ్యమైన విషయాలను రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర సంఘటన కార్యదర్శి కీ తెలియజేస్తున్నామని, ఎస్సీ మహిళను అయినా తనను బిజెపి పార్టీలో కులాలను చూచి విలువ ఇచ్చే సాంప్రదాయాలను కోన సాగించడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర పార్టీ దీనిపైన సమగ్రంగా విచారణ జరిపి అందరినీ కలుపుకొని, అందరికీ సమాచారం ఇచ్చే విధంగా కార్యక్రమాలను నిర్వహించే వారినీ ప్రోత్సహించాలని ఆమె చూచించారు.

# మానవ హక్కుల పరిరక్షణ,అవినీతి నిరోధానికి ఫౌండేషన్ పనిచేస్తుంది:పడాల నాగిరెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** మానవ హక్కుల ఉల్లంఘనలు విచారించడం,అవినీతి నిరోధక చట్టాల అమలులో ప్రభుత్వానికి సహాయపడటం ప్రభుత్వానికి సహాయపడటం, ప్రజా హక్కులపై అవగాహన కల్పించడం మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిరోధం కు మానవ హక్కులు రక్షణ, అవినీతి నిరోధక ఫౌండేషన్ పనిచేస్తుందని ఇటీవల నూతనంగా నియమితులైన ఆ సంస్థ అనపర్తి నియోజకవర్గ కన్వీనర్ పడాల నాగిరెడ్డి అన్నారు. ఇటీవల మానవ హక్కులు రక్షణ, అవినీతి నిరోధక ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి, జాతీయ డైరెక్టర్ రోడ్డా తిరుపతయ్య అనపర్తి నియోజకవర్గ కన్వీనర్ గా పడాల నాగిరెడ్డిని నియమించడం జరిగింది.ఈ సందర్భంగా నాగిరెడ్డిని సీనియర్ పాత్రికేయులు సత్తి శ్రీనివాసరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, కర్రి నాగిరెడ్డి, మల్లిడి సత్యనారాయణ రెడ్డి (సత్తిరెడ్డి), పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి నాగ శ్రీనివాసరెడ్డి, సత్తి ప్రదీప్ రెడ్డి, సత్తి అరుణ్ కుమార్ రెడ్డి, కర్రి శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి,మల్లిడి కృష్ణారెడ్డి తదితరులు అభినందించారు.

# కెనాల్ రోడ్డు మరమ్మతు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

**– కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన కు కృషి: ఎమ్మెల్యే నల్లమిల్లి**



కెనాల్ రోడ్డు మరమ్మతు పనులకు రూ.4.50 కోట్లు, మరొక గ్రాంట్ 2.60 వెరసి రూ.7.10 కోట్లు మంజూరు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం పరిధిలోని బిక్కవోలు నుండి అనపర్తి వరకు కెనాల్ రోడ్డు అభివృద్ధి చేసేందుకు మరమ్మతు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి నుండి బిక్కవోలు కెనాల్ రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నల్లమిల్లి అనపర్తి లో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల మరమ్మతు పనులు చేసినప్పటికీ రోడ్డు మళ్ళీ పాడైపోవడంతో ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి శాఖకు విజ్ఞప్తి చేస్తే అనపర్తి నియోజకవర్గం పరిధిలో చేయడం జరిగిందని తెలిపారు. కెనాల్ రోడ్డు మార్గం లో అనపర్తి, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గ ప్రజానీకం అటు రాజమహేంద్రవరం ఇటు కాకినాడ ప్రయాణం కొనసాగిస్తారని అటువంటి పరిస్థితుల్లో గడిచిన 15 ఏళ్లగా రోడ్డు దుర్భరంగా మారడం తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. పి పి పి మోడల్ లో కెనాల్ రోడ్డు అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేయడం రూ. 650 కోట్లు అవసరమని గుర్తించడం జరిగిందని అవన్నీ కార్యరూపం దాల్చే వరకు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. గత ప్రభుత్వంలో అనాటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కెనాల్ రోడ్డు బ్లాక్ లిస్టు లో పెట్టారని చెప్పడం జరిగేదని కానీ ఎక్కడ రోడ్లును బ్లాక్ లిస్టులో పెట్టరని అలా పెట్టి ఉంటే ఇప్పుడు నిధులు ఎందుకు వస్తాయని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మాలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తుందని అస్తవ్యస్తంగా తయారైన రహదారులను అభివృద్ధి పర్చి యధా తధా స్థితికి తీసుకొచ్చే కృత నిశ్చయంతో ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు,అనపర్తి సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను),మల్లిడి ఆదినారాయణ రెడ్డి,మల్లిడి కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి,ఆళ్ళ గోవిందు, సిరసపల్లి నాగేశ్వరరావు,మాజీ జెడ్పీటీసీ కర్రి శేషారత్నం,సర్పంచులు గొల్లు హేమ తులసి (కుతుకులూరు), గిరడా గంగాభవాని (రామవరం), బాబూరావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూకరత్నం వర్ధంతి సందర్భంగా వృద్ధులకు పౌష్టికాహారం పంపిణీ




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):** అనపర్తి శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పౌష్టికాహారం,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. చుక్కా నూకరత్నం నాల్గవ వర్ధంతి సందర్భంగా భర్త చింతా వీర్రాఘవరెడ్డి సహకారంతో రైజింగ్ హ్యాండ్స ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధుల సౌకర్యార్థం ఇడ్లీ రవ్వ, పంచదార, కందిపప్పు ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు,రస్కులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి ఆదిరెడ్డి, తాడి చంద్రశేఖర్ రెడ్డి (చందు),చావలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తి పెంపోందిస్తుంది:ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రామవరం):** సంక్రాంతి సమయంలో కబడ్డీ పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడం తో పాటు పల్లెల్లో పండుగ వాతావరణాన్ని మరింత ఉల్లాసభరితంగా చేస్తాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం అనపర్తి మండలం రామవరం లో సంక్రాంతి సందర్భంగా జనవరి 13,14,15 తేదీల్లో పందలపాకలో యువత ఆధ్వర్యంలో నిర్వహించనున్న పికెఎల్5 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సంబంధించిన కర్ర పత్రం ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, యూత్ పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనతో ఎమ్మెల్యేకు 'నిద్ర కరువు'..!

**– బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటారు.. చేరికలు చూస్తే ఎందుకు భయం?**
**– శేరిలింగంపల్లిలో రాజకీయ అడ్డంకుల రాజకీయం**




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్ పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 26న పర్యటించనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రాజకీయ ఉలికిపాటుకు గురయ్యారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు జరగనున్నాయన్న వార్తలతో ఎమ్మెల్యే గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

**ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి బెదిరింపుల రాజకీయం ఎందుకు..!?**

కేటీఆర్ పాల్గొననున్న చేరికల సభ కోసం శ్రీ గోదాకృష్ణ గార్డెన్స్‌లో ముందుగానే కార్యక్రమం ఖరారు చేసి, నిర్వాహకులు అడ్వాన్స్ సొమ్ములు చెల్లించినప్పటికీ.. స్థానిక కార్పొరేటర్‌తో కలిసి ఎమ్మెల్యే ఫంక్షన్ హాల్ యాజమాన్యాన్ని బెదిరించి ఇక్కడ ఫంక్షన్ వద్దు అని చెప్పించారని అనిల్ రెడ్డి ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంపై నమ్మకానికి తూట్లు పొడిచే చర్యగా ఆయన అభివర్ణించారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేనంటారు.. చేరికలకు అడ్డంకులెందుకు?**

పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసిన షంషీగూడ ఎల్లమ్మ బండకు చెందిన నాయకులు అనిల్ రెడ్డి.. అరెకపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారని అధికారికంగా చెప్పినప్పటికీ, అదే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గానికి రావడమే భయంగా మారిందని విమర్శించారు. మీరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అయితే.. కేటీఆర్ వస్తున్న కార్యక్రమంలో పాల్గొనాలి. పర్యటనను పండుగలా చేసుకోవాలి. కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చడంలో ముందుండాలి. కానీ ఇక్కడ మాత్రం సభల్ని అడ్డుకోవడం, మీటింగ్ హాళ్లను మూసేయించడం ఎందుకు ? అని నిలదీశారు.

**భయం ఉంటే నే బెదిరింపులు**

నియోజకవర్గంలో ప్రజల మద్దతు కోల్పోయామన్న భయమే ఈ అడ్డంకుల రాజకీయానికి మూలమని అనిల్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకపోతేనే బెదిరింపుల పంథా ఎంచుకుంటారని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

**26న ప్రజల ముందే నిజం తేలుతుంది**

ఇలాంటి బెదిరింపులకు తాము భయపడబోమని స్పష్టం చేసిన ఆయన%ొ% ఈనెల 26న కేటీఆర్ సమక్షంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమని ప్రకటించారు. ఆ రోజు ఎవరు ఏ పార్టీలో ఉన్నారో, ఎవరు ప్రజల నమ్మకాన్ని కోల్పోయారో ప్రజల ముందే తేలుతుందని చెప్పారు.

**అడ్డంకులు కాదు.. ప్రజల తీర్పే ముఖ్యం**

అడ్డంకులు సృష్టించడం ద్వారా రాజకీయ భవిష్యత్తు నిలబడదని, ప్రజల తీర్పే తుది తీర్పని అనిల్ రెడ్డి హెచ్చరించారు. కేటీఆర్ పర్యటనతో శేరిలింగంపల్లి రాజకీయాల్లో స్పష్టమైన మలుపు కనిపిస్తుందని అన్నారు.

# నూతన సంవత్సర వేడుకలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

**– బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు**




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరీలింగంపల్లి హైదరాబాద్, డిసెంబర్ 22:** నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో నిరోధించడానికి రాష్ట్రంలోని అన్ని పోలీస్ కమీషనరేట్ల పరిధిలో ప్రత్యేక నిఘా ఉంచాలని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణరావు పోలీస్ ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కాచిగూడలోని భజరంగ్ సేన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రవీణ్ యాదవ్, సతీష్ రాజ్లతో కలిసి ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, గంజాయి, లాంటి పదార్థాల రవాణాను, వినియోగాన్ని అరికట్టడానికి పబ్లు, హుక్కా లాంజ్లు, రిసార్టు, ఫామ్ హౌస్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన కోరారు. యువతో పెరుగుతున్న మాదకద్రవ్య వ్యసనం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం యువకులను సనాతన సంస్కృతి, సాంప్రదాయ విలువల నుండి దూరం చేస్తోందని పేర్కొన్నారు. యువతను క్రమశిక్షణ, మంచి అలవాట్లు, సాంస్కృతిక విలువల వైపు పర్యవేక్షించడం, మార్గనిర్ధేశం చేయడంలో తల్లిదండ్రులు, పెద్దలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్ సేన నాయకులు రాఘవ, జగదీష్, మనోజ్, సాయినాథ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ పోలీస్ స్టేషన్ అభివృద్ధికి కృషి

**– బోర్ వెల్ పనులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**



**తెలుగు వెలుగు: వికారాబాద్, డిసెంబర్:22.** జిల్లాలో మహిళల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. సోమవారం మహిళ పోలీస్ స్టేషన్ ఆధునీకరణ, సిబ్బంది సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, జిల్లా ఎస్పీ ఉమెన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన బోర్ వెల్ పనులను ప్రారంభించారు. తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా భవన మరమ్మతుల నిర్వహణ నిమిత్తం మంజూరైన నిధులతో ఈ పనులను చేపట్టినట్లు ఎస్పీ ఈ సందర్భంగా వెల్లడించారు. హౌసింగ్ కార్పొరేషన్ నుండి విడుదలైన నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఉమెన్ పోలీస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని, మౌలిక సదుపాయాల ను మెరుగుపరచాలని స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. సరోజా ను ఆదేశించారు. అనంతరం ఎస్పీ ఉమెన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని పెండింగ్ ఫైల్స్, రికార్డ్స్ ను, స్టేషన్‌లోని రిసెప్షన్ కేంద్రం, బ్యారక్స్, రైటర్ రూమ్‌లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ సలహాలు, సూచనలు చేయడం జరిగింది. కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, కేసుల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉమెన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల అత్యంత సున్నితంగా, బాధ్యతా యుతంగ వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. "మహిళా భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహించాలి" అని ఎస్పీ సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ వాతావరణం ఫిర్యాదు దారులకు భరోసా కల్పించేలా ఉండాలని ఎస్పీ తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.సరోజా, ఎస్ఐ లు అనిత, స్రవంతి, శ్వేత, రాణి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రజలు సనాతన ధర్మం వైపు పయణం

## – భారతీయులు తిరోగమణ తీరు ఆందోళన కల్గిస్తున్నది



**తెలుగు వెలుగు: వికారాబాద్, డిసెంబర్ –22.**
ప్రపంచ ప్రజలంతా సనాతన ధర్మాన్ని స్వీకరించి హైందవ తత్వాన్ని పొందుతుంటే, భారతదేశంలో ఉన్న హిందూ సమాజం పరమతాల ఉచ్చులో పడి తమ సొంత ఉనికినే కోల్పోతుందని హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ వైద్యులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆందోళన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...
యువతరానికీ నా హిందూ సోదర%–%సోదరీమణులార, ఈ రోజు మనం ఇక్కడ కలిసింది, ఒక సాధారణ సమావేశం కాదు. ఇది ఓ రాజకీయ కార్యక్రమం అంతకంటే కాదు. ఇది హిందూ సమాజం ఆత్మగౌరవాన్ని ప్రశ్నించే క్షణం! ఇది సనాతన ధర్మం భవిష్యత్తును నిర్ణయించే సమయం మిత్రులారా,
మన దేశానికి వేల యేళ్ల చరిత్ర కలిగిన భారతదేశం, కానీ ఆ చరిత్రకు వెన్నెముకలుగా నిలిచినవి
మన హిందూ దేవాలయాలు. మన సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాలు అంటే కేవలం రాళ్ల%–%గోడలు కాదు. అవి విద్యాలయాలు, అవి అన్నదాన ప్రసాదం వితరణ కేంద్రాలు, అవి సంస్కృతి పరిరక్షణ కోటలు అన్నారు. కానీ ఈ రోజు మనం ఒక చేదు నిజాన్ని ఒప్పుకోవాలి, హిందూ దేవాలయాలు హిందువుల చేతుల్లో లేవు! ప్రభుత్వాలు మారుతున్నాయి. మంత్రులు పాలకులు మారుతున్నారు. కానీ దేవాలయాల మీద ప్రభుత్వ పట్టు మాత్రం తగ్గడం లేదు. మంత్రి సంతకం లేకుండా ఆలయానికి ఒక చిన్న పని కూడా జరగదు. భక్తుల విశ్వాసంకు ఇక్కడ లెక్క లేదు, తెల్ల కాగితాలపై, నిబంధనలే మనను శాశిస్తున్నాయి! ఇది ఏ రకం న్యాయం..? అని అయన ప్రశ్నించారు. ఇది ఏ రకం స్వేచ్ఛ?
సోదరులారా, ఒక ప్రశ్న వేస్తాను, ప్రపంచంలో ఏ దేశంలోనైనా
ఒక మతానికి చెందిన దేవాలయాలన్నీ ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయా?
మసీదులు ప్రభుత్వ శాఖల నడుస్తున్నాయా?



చర్చిలను కలెక్టర్ ఆదేశాలతో నడుపుతున్నారా?
లేదు! కానీ హిందూ దేవాలయాల విషయంలో మాత్రం ప్రభుత్వానికి సంపూర్ణ అధికారం ఎందుకు? ఇది వివక్ష కాదా? ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం కాదా సోదరులారా అంటూ హిందూ సమాజాన్ని ప్రశ్నించారు.
తెలంగాణలోనే కాదు, దేశమంతటా హిందూ దేవాలయ భూములు వేల ఎకరాలు మాయమయ్యాయి. ఎవరు కాపాడాలి? ఈ మార్పులు ఏ ప్రభుత్వం పాలకుల కాలంలో పోయాయి, ప్రభుత్వాల కాలంలోనే!
ఇది అవినీతి సమస్య కాదని, ఇది వ్యవస్థాపరమైన అన్యాయం జరిగిందని తెలిపారు. భక్తుల కానుకలు ఇచ్చిన ఆదాయం దేవాలయాలకు కాకుండా ఇతర అవసరాలకు మళ్లుతోంది.
భక్తులు కానుకలు ఇస్తే ఆ డబ్బు ధర్మానికి ఉపయోగపడకుండా
బడ్జెట్ లో కలిసిపోతోంది. ఇది ఎక్కడి ధర్మము, ఇది న్యాయము కదా ప్రజలు ఎందుకు ప్రశ్నించరు.
హిందూ సమాజం ఒక పెద్ద తప్పు చేసింది. అది ఏమిటంటే "మౌనం".
మనం నోరు విప్పలేదు. మన దేవాలయాల కోసం గట్టిగా అడగలేదు. మన హక్కుల కోసం ఏకతాటిపై నిలబడలేదు. అందుకే ఈ రోజు మనం ఒక స్పష్టమైన డిమాండ్ ను ఎత్తుకొని పోరాటం చెయ్యాలని కోరారు. హిందూ దేవాలయాల నిర్వహణను,
ప్రభుత్వ అధీనం నుండి పూర్తిగా వేరుచేయాలి!
హిందూ భక్త సమాజం ఆధ్వర్యంలో స్వతంత్ర "సనాతన బోర్డు" ఏర్పాటు చేయాలి! ఈ బోర్డు రాజకీయాలకు అతీతంగా ఉండాలి. పాలకులకు బానిసగా కాకూడదు. దీనిలో సాధు, సంతులు, పండితులు ఉండాలి, న్యాయ నిపుణులు ఉండాలి, ఆర్థిక నిపుణులు ఉండాలి, నిజమైన భక్తులు ఉండాలి. అప్పుడు మాత్రమే
దేవాలయాల ఆస్తులు కాపాడ బడతాయి, ధర్మం బలపడుతుంది.
హిందూ సమాజానికి న్యాయం జరుగుతుంది. ఇది ఎవరికి వ్యతిరేక ఉద్యమం కాదు. ఇది ఏ మతానికి వ్యతిరేకం కాదు. ఇది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఉద్యమం! ఇది సమానత్వం కోసం పోరాటం!!
మనం చట్టబద్ధంగా పోరాడాలి.
శాంతియుతంగా ముందుకు సాగాలి. కానీ వెనక్కి తగ్గకూడదు,
ఈ రోజు మనం మాట్లాడితేనే రేపు మన పిల్లలు గౌరవంతో గర్వంగా బ్రతుకుతూ చరిత్ర ను చెప్పుకుంటారు."మా తల్లిదండ్రులు
హిందూ ధర్మం కోసం నిలబడ్డారు" అని! లేదంటే%ొా% చరిత్ర మనల్ని క్షమించదు. కాబట్టి ఏకమవండి,
ధర్మం కోసం నిలబడండి, హిందూ దేవాలయాల విముక్తి కీ సహకరించండని పిలుపునిచ్చారు.

## పోలీస్ కాలనీ లో చర్చికి నిర్మాణ అనుమతులు ఇచ్చార..?

### – మున్సిపల్ అధికారుల వివరణ కోరిన : కాలనీ సొసైటీ కమిటీ

తెలుగు వెలుగు : వికారాబాద్, డిసెంబర్" 22:
వికారాబాద్ మునిసిపల్ పట్టణం పరిధిలోని సూర్య ప్రకాష్ టౌన్ షిఫ్ పోలీస్ కాలనీలో నిర్మిస్తున్న చర్చికి, నిర్మాణ అనుమతులు ఉన్నాయా లెవా అని మున్సిపల్ అధికారుల వివరణ కోరిన కాలనీ సొసైటీ కమిటీ అధ్యక్షుడు గిరివా చారి సోమవారం నిర్వహించిన ప్రజా ధరాకే లో వినతిపత్రం ఇచ్చారు.
ఫిర్యాదు పై స్పందించిన మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణంకు ఎలాంటి, అనుమతులు తమ కార్యాలయం నుండి ఇవ్వలేదని, దరఖాస్తులో... కమిటీ కేటాయించి స్థలం 220 చదరపు గజాలు కాగా చర్చి నిర్మాణం లో సుమారుగా 265 చదరపు గజాలు స్థలము ఉన్నదని, మున్సిపల్ అధికారులు నిర్ధారించారు. ఓరల్గా చెప్పి చేతులు దులుపు కొనేందుకు అధికారులు ప్రయత్నం చేశారు. కాలనీ కమిటీ సభ్యులు లిఖిత పూర్వకంగా సమాధానం కావాలని కోరగా అక్కడికి వచ్చిన మున్సిపల్ సిబ్బంది, అక్రమంగా నిర్మాణం చేస్తున్న వారికీ వత్తాసు పలికి నట్లు సమాచారం. అదే కాలనిలో నివాసం ఉంటున్న కమిషనర్, మరి కొందరు సిబ్బంది కలిసి, ఈ అక్రమంగా నిర్మిస్తున్న వారి నుండి పెద్దమొత్తంగా నగదు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. మున్సిపల్ అధికారులు గతంలోనే అనుమతులు లేవని నోటీసు జరిచేశారు. అయినా రాత్రికి రాత్రే పనులు జరగడంపై పలు అనుమానాలకు తవిస్తోంది. మున్సిపల్ అధికారులు చేతివాటం పై నమ్మకం లేక జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా ధరాకే లో సహితం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. స్థానిక ఎమ్మెల్యే సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, క్రిస్టియన్ సంఘాల బిషఫ్ లు మాకు అండగా ఉన్నట్లు కొందరు పోలీస్ లు, ప్రచారం చేసుకుని అక్రమంగా చర్చిని నిర్మిస్తున్నారని, కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. వంద శాతం హిందువులు ఉన్న ఈ కాలనిలో ఓసి, బిసి, ఎస్టీ, ఎస్సి ల రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన కుటుంబాలు నివసించే ఇండ్ల మధ్యన ఒక్క క్రిస్టియన్ కుటుంబమ్ కూడా లేకపోవడం కోసమేరుపు అని పరిశీలకులు పేర్కొంటున్నారు. కాలనీ కమిటీ సభ్యులు కూడా అక్రమాలకు పాల్పడి మేతడిస్ట్ చర్చికి 220 చదరపు గజాలు రిజిస్టర్ చేసినట్లు పుకార్లు సికార్లు చేస్తున్నాయి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుంటేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## రోడ్లు బాగో లేక కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకొని Tgiic, ప్రభుత్వం...

### – బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు వేయకుంటే ఉద్యమం ఉధృతం...

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 22**

Citu జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్...
రోడ్లు వేయాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలనీ CITU ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...





వేలాది మంది కార్మికులు రోజు డ్యూటీలకు వస్తూ పోతూ ఉండగా రోడ్లు బాగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నా టీజీఐఐసి అధికారులు ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని తక్షణమే బూచినేల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో బుర్దిపాడు బుచినేల్లి వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేసి కొత్త రోడ్లు నిర్మించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం డిమాండ్ చేశారు. ఈరోజు ఆల్ఫా పరిశ్రమ వద్ద ఈ సమస్య పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో విస్తృతంగా సంతకాల సేకరణ చేపట్టాలనే కార్యక్రమం లో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కనీసం రోడ్లను కూడా వేయకుండా లక్షల్లో వసూలు చేసే టాక్స్ ల పైన ఉన్న శ్రద్ధ కనీస సౌకర్యాలు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేకపోవడం దారుణమని ఇప్పటికే అనేకమంది కార్మికులకు ప్రమాదాలు జరిగాయని అయినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు రాత్రి వేళల్లో ఉదయం పూట కార్మికులు డ్యూటీలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని వెంటనే ఈ రోడ్డు సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారం. ఇప్పటికైనా టీజీఐఐసీ అధికారులు ప్రభుత్వం దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని పర్యటించాలని పరిశీలించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ వివిధ పరిశ్రమల ప్రధాన కార్యదర్శిలు నాయకులు సందీప్ రెడ్డి రవి శ్రీకాంత్ వాహెదిన్ రాములు ఉమా మధుకర్ పులిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త సర్పంచులు

### – అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవాలు



**తెలుగు వెలుగు–భీమదేవరపల్లి**
భీమదేవరపల్లి మండలంలో నూతన సర్పంచులు సోమవారం బాధ్యతలతో కొలువుదీరారు. ప్రమాణ స్వీకారోత్సవాలు అత్యంత అట్టహాసంగా జరిగాయి. ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి లతోపాటు అన్ని గ్రామాల సర్పంచు లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల తో స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన సర్పంచులను నాయకులు, ప్రజలు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ హాజరయ్యారు.

## సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలలో పాల్గొన్న సుడా చైర్మన్

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 22**
సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని నిధులు తీసుకురావడంలో తమవంతు సహకారం అందిస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.కొత్తపల్లి మండలం ఎల్గందల్,కరీంనగర్ రూరల్ మండలం బహదూరా?న్ పేట్,చామన్ పల్లి,చర్లభూత్కూర్, దుబ్బపల్లి,ఫకీర్ పేట్,జూబ్లీ నగర్, ఎలబోతారం గ్రామాల్లో సుడా చైర్మన్ పాల్గొన్నారు.మిగితా గ్రామాల సర్పంచులు ఆహ్వానించినప్పటికీ సమయాభావం వల్ల హాజరుకాలేకపోయారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి పిట్టల రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు







**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 22**
జహీరాబాద్ మండలంలోని హొతి బి గ్రామా పంచాయతీ సర్పంచ్ దాసరి మచ్చేందర్ శేఖపూర్ తాండా గ్రామా పంచాయితీ సర్పంచ్ మోహన్ రాథోడ్ ,అల్గోల్ గ్రామా పంచాయితీ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి మొగుడం పల్లి మండలం గుడుపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి గార్ల ఆహ్వానం మేరకు సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ ,మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్ ,మాజీ పట్టాణ అధ్యక్షుడు యాకుబ్ ,జహీరాబాద్ నియోజకవర్గ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డమీది విజేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా ,మాజీ సర్పంచులు చిన్న రెడ్డి ,జగదీశ్ ,మాజీ ఎంపీటీసీ రాములు హుగ్గెల్లి గ్రామా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దత్తు రెడ్డి ,తదితరులు కార్యక్రమంలో హొతి బి గ్రామ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ ,శేఖ పూర్ మాజీ సర్పంచ్ శంకర్ అల్గోల్ గ్రామా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్ర కాంత్ రెడ్డి ,ప్రభాకర్ ,అనిల్ ,శ్రీకాంత్ ,తాహెర్ ,ముబీన్ శేఖపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ ,నాయకులు గంటా శ్రీనివాస్ కలీమొద్దీన్ ,నర్సింహా రెడ్డి రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యకీయ నాయకుల తో కలిసి ఈవిఎమ్ ల పరిశీలన : కలెక్టర్ ప్రతిక్ జైన్



**తెలుగు వెలుగు: వికారాబాద్, డిసెంబర్4:**
వికారాబాద్ జిల్లా ఎఎంసి గోడౌను, తోపాటు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ని హాల్ నందు భద్ర పర్చిన ఈవి ఎం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అయన వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధుల ఆధ్వర్యంలో వివి ప్యాట్లను పరిశీలించారు.

## నేతకాని కుల సంఘం సభ్యులను సన్మానించిన జాడి బాల్రెడ్డి

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 22**
కరీంనగర్ రేకుర్తి 19వ డివిజన్ విజయపురి నేతకాని కుల సంఘం సభ్యులు ద్వారా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు గోదారి బాలకిషన్ ,ఉపాధ్యక్షులు బండారి గోపి, కోశాధికారి గోదారి నరేష్ ,ముఖ్య సలహాదారులుగా డాక్టర్ మంగుస్వామి, జాడి ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు గొల్లె కనకయ్య ,ప్రధాన కార్యదర్శి బోర్లకుంట లక్ష్మణ్, కార్యదర్శిగా తాళ్లపల్లి కిషన్, కార్యవర్గ సభ్యులుగా జాడి రాజు, గోదరి నారాయణ, కామెర సంపత్, అక్క పెల్లి లక్ష్మి, బోర్లకుంట లక్ష్మి, జాడి కనకమ్మ ,కుల సంఘ సభ్యులచే ఎన్నుకోబడ్డారు. ఎన్నుకోబడ్డ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కోశాధికారి లను నేతకాని రాష్ట్ర జన చైతన్య సేవాసమితి అధ్యక్షులు జాడి బాలారెడ్డి , ముదిమడుగుల లక్ష్మీ రాజ్యం, గోలే రాజు, విద్యాసాగర్ ప్రశాంత్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జాడి బాల రెడ్డి మాట్లాడుతూ నేతకాని కుల సంఘం భవనం కొరకు అహర్నిశలు కష్టపడతానని అన్నారు. నేతకాని కులం ఐక్యతను సాటి చెప్పాలని ఒకరికొకరు స్నేహ దృక్పథంతో ముందుకెళ్లాలని

తెలుగు-వెలుగు
మంగళవారం డిసెంబర్ 23 2025

## 7 ఉన్నత విద్యాసంస్థల్లో అంతరిక్ష ప్రయోగశాలలు

### – ఇన్‌స్పేస్ ప్రతిపాదన



**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్ 22, 2025**

దేశవ్యాప్తంగా ఏడు ఉన్నత విద్యా సంస్థల్లో అంతరిక్ష ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలని రోదసి రంగ ప్రోత్సాహక సంస్థ 'ఇన్‌స్పేస్' ప్రతిపాదించింది. దీనివల్ల అంతరిక్ష పరిజ్ఞాన రంగంలో కోర్సులు చేస్తున్న విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ పొందడానికి వీలవుతుందని పేర్కొంది. దేశంలో ఇప్పుడిప్పుడే వేళ్లూనుకుంటున్న ప్రైవేటు అంతరిక్ష రంగానికి అవసరమైన నిపుణులను అందించడానికి ఇది దోహదపడుతుందని పేర్కొంది. పరిశ్రమలు– విద్యా సంస్థల మధ్య అర్థవంతమైన భాగస్వామ్యానికి ఇది వీలు కల్పిస్తుందని ఇన్‌స్పేస్ ఉన్నతాధికారి వినోద్ కుమార్ తెలిపారు. అగ్రశ్రేణి అంతరిక్ష ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారత దీర్ఘకాల లక్ష్యాన్ని సాకారం చేసుకునేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు. దేశంలోని ఏడు జోన్ల నుంచి ఏడు విద్యా సంస్థలను దశలవారీగా ఎంపిక చేస్తామన్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 75 శాతాన్ని (గరిష్ఠంగా ఒక్కో విద్యా సంస్థకు రూ.5 కోట్లు) ఇన్‌స్పేస్ సమకూరుస్తుందని చెప్పారు.

## 31లోగా అద్దె భవనాలను ఖాళీ చేయాలి

### – అన్ని శాఖలకు సీఎస్ ఉత్తర్వులు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 22,2025**

ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని శాఖల కార్యాలయాలను ఈ నెల 31లోగా ఖాళీ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ గడువు తేదీని దాటి ఏదైనా కార్యాలయం కొనసాగితే వాటికి ఫిబ్రవరి 1 నుంచి అద్దె సొమ్ము చెల్లించవద్దని ఖజానా శాఖను ఆదేశించారు. ఈ నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత కార్యాలయ పరిపాలనాధికారి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ వచ్చే నెల 1వ తేదీ నుంచి తప్పనిసరిగా ప్రభుత్వ భవనాల్లోనే పనిచేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీలు, సొసైటీలు, ఏ ఇతర ప్రభుత్వ కార్యాలయమైనా ప్రైవేటు భవనంలో కొనసాగడానికి వీల్లేదన్నారు. ఉమ్మడి ఏపీ రాష్ట్ర విభజన తర్వాత పలు ప్రభుత్వ భవనాల్లో ఖాళీ స్థలం లభించిందని, దానిని ఉపయోగించుకోవాలని అన్ని శాఖలను సీఎస్ ఆదేశించారు.

## గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

### – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22 (తెలుగు వెలుగు ):**
పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి లోక్ సభ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి లతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మెల్ అకాడమీలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**మందమర్రి, డిసెంబర్ 22 (తెలుగు వెలుగు ):**




కార్మెల్ అకాడమీ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ హాజరయ్యారు.
వేడుకలలో భాగంగా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న మ్యాథమెటిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి ఏరియా జీఎం రాధాకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గణిత శాస్త్రానికి పునాదులు వేసిన అసాధారణ మేధావి శ్రీనివాస రామానుజన్ కృషి, మేధస్సు, పట్టుదల ఆలోచన శక్తి, ఎన్నో గణిత సిద్ధాంతాలను ప్రపంచానికి అందించిన గణిత మేధావని, ఆవిష్కరణలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తునే ఉంటాయని తెలిపారు. వారి మార్గంలో నూతన ఆవిష్కరణలకు తోడ్పాటునిస్తున్న ఉపాధ్యాయులు గణితం అంటేనే జీవితం అని జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పరిష్కారం లేని సమస్య లేదని ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ పయసు, ఫాదర్ సాఫిన్, ఫాదర్ జిజో, కార్మెల్ పాఠశాల డైరెక్టర్ జేవీఆర్ రెక్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారత్ బచావో నాయకుడు ఇన్నయ్య నువెంటనే విడుదల చేయాలి..

### – విప్లవ ప్రజా ఫ్రంట్ నాయకుడు మోటమర్రి జనార్ధన్.

**హైదరాబాద్ డిసెంబర్ 22 తెలుగు వెలుగు .**



తన సొంత గ్రామంలో ఇన్నయ్య ఆయన భార్య ఇద్దరు కలిసి కొన్ని సంవత్సరాలుగా అనాధ పిల్లల ఆశ్రమం, స్కూలును నడుపుతున్నారు.
నిన్న మధ్యాహ్నం ఇన్నయ్య భార్యతోటి కలిసి అనాధ పిల్లలు స్కూల్ దగ్గరికి వెళ్లారు.
అంతలోనే %చీ×లా% పోలీసులు 30 మంది అనాధ పిల్లల స్కూలు చుట్టుముట్టినారు .
ఒక్కరు కూడా స్కూల్ నుండి బయటికి వెళ్లకుండా పోలీసులు చుట్టుముట్టినారు .
స్కూల్ లోపలికెళ్ళి ఇన్నయ్య దగ్గర ఉన్న ఫోను లాక్కుని నిన్ను అరెస్ట్ చేస్తున్నామని చెప్పారు
ఎందుకని అడిగితే
నీకు మావోయిస్టు పార్టీ తోటి సంబంధం ఉన్నాయని చెప్తున్నారు.
కేంద్ర హోం శాఖ మంత్రినీ దూషించారని చెప్తూ
అలాగే పదిహేను రోజుల క్రితం కామ్రేడ్ అమరుడు హిడ్మా తల్లిని కలిసినందుకు నీ (ఇన్నయ్య)మీద ఊపా చట్టం కింద కేసు నమోదు చేసినామని చెప్పి కోర్టు తీసుకెళ్తామని చెప్పారు.
ఇది ఎక్కడి అన్యాయం అని కామ్రేడ్ మోటమరి జనార్ధన్ ప్రశ్నించారు.
బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాలు
దండకారణ్యంలో ఖనిజ సంపాదన ఇతర దేశాలకు పంపించాల నే ఒప్పందం కుదుర్చుకొని
అక్కడ నివసిస్తున్న ఆదివాసి ప్రజల పైన దాడులు చేస్తూ
వాళ్లకు అండగా నిలబడి ప్రజా పోరాటం చేస్తున్న మావోయిస్టు పార్టీ నాయకులనుబూ టకపు ఎన్కౌంటర్ పేరుతోటి చంపుతున్నారు
అలాగే మహిళ పైన అత్యాచారం చేస్తూ చిత్ర హింసలు పెడుతున్నారు.
ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఆదివాసి ప్రజలు చెట్టుకు పిట్టల రాలిన రాలిపోతున్నారు.
కచ్చితంగా ఏదో ఒక రోజు ఆదివాసి ప్రజలు తిరుగుబడతారు. అలాగే దండకారణ్యం లో జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకోవడానికి హైదరాబాద్ నుంచి ప్రజా సంఘాల నాయకులు వెళ్తుంటే వాళ్ళని అడ్డుకుని బెదిరిస్తూ వాళ్లపైన కేసులు పెడుతున్నారు
ప్రజలారా మనం కచ్చితంగా మన హక్కులను కాపాడుకునే రోజు వచ్చినాయి
ప్రతి ఒక్కరు ప్రజా పోరాటం చేయాల్సిన అవసరం వచ్చింది.
58 సంవత్సరాలుగా ఆదివాసి ప్రజలకు అండగా నిలబడి పేదల ప్రజల రాజాధికారం రావాలని పోరాటం చేస్తూ ఎందరో అమరవీరులు చనిపోతున్నారు
వాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది ప్రజలారా రండి
వాళ్లకు అండగా నిలబడి పోరాటం చేద్దాం
వాళ్లు మన కోసం పోరాడుతున్నారు మన హక్కుల కోసం పోరాడుతున్నారు .
ఇప్పుడు అర్బన్ నక్సలైట్ అనే పేరు తోటి ప్రజా నాయకుల పైన ఊప చట్టం కింద కేసు నమోదు చేసి బెదిరిస్తున్నారు.
నిరంతరం ప్రజా సంఘాల నాయకులు ఎక్కడ అన్యాయం జరుగుతే అక్కడికి వెళ్లి ప్రశ్నిస్తున్నారు వాళ్లకు అండగా నిలబడుతున్నారు. అందుకని వాళ్లపైన అర్బన్ నక్సలైట్ పేరుతోటి చాలా చిత్రహింసలు పెడుతున్నారు .
ప్రజలారా రండి మనందరం కలిసి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాటం చేద్దాం మన హక్కులను మనం సాధించుకుందాం. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను
దయచేసి దండకరణ్యంలో బుటకపు ఎన్కౌంటర్లో వెంటనే నిలిపివేయాలి
మావోయిస్టు పార్టీ తోటి శాంతి చర్చలు జరపాలి మా ప్రజా సంఘం నాయకులు జైల్లో కొన్ని సంవత్సరాలుగా ఉంటున్నారు వాళ్ళని వెంటనే విడుదల చేయాలి.

# త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్ 22,2025**

**– ఈ సర్వేను బీఎల్‌వోలు విజయవంతం చేయాలి**
**– పౌరసత్వానికి, పుట్టిన తేదీకి ఆధార్ ప్రామాణికం కాదు**
**– కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**
**– బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్**

తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను త్వరలో నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐఆర్ జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని వెల్లడించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కొనసాగుతోందని వెల్లడించారు. బిహార్‌లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రామాణికంగా తీసుకుని తెలంగాణలోనూ బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) సర్వేను విజయవంతం చేయాలని కోరారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం బీఎల్‌వోలతో సీఈసీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. "దేశ ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక. మన దేశ ఎన్నికల వ్యవస్థ నిర్వహణను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. బిహార్‌లో ఎస్ఐఆర్ సర్వేను బీఎల్‌వోలు విజయవంతం చేసి దేశానికి మార్గనిర్దేశం చేశారు. అక్కడ ఎస్ఐఆర్ తర్వాత 7.5 కోట్ల మందితో ఓటర్ల జాబితాను విడుదల చేశాం. వాటిపై ఫిర్యాదులేవీ రాలేదు. అక్కడ ఎన్నికలు జరిగాక ఈవీఎంలు, వీవీప్యాట్లపై కూడా ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాలేదు.

### 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో

తెలంగాణలో సగటున 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో ఉంటారు. ఇప్పటికే ఎస్ఐఆర్ చేసిన చోట్ల.. చనిపోయినవారి పేర్లు, ఒక వ్యక్తికి రెండు ఓట్ల వంటివి కనిపించాయి. ఇలాంటివి తెలంగాణలోనూ ఉండవచ్చు. ఎస్ఐఆర్ ద్వారా అలాంటి వాటిని సవరించాలి. దేశంలో రాజ్యాంగానికి అతి పెద్ద సైనికుడు బీఎల్‌వోనే. దేశంలో ఎన్నికల కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఏడు దేశాల నుంచి 20 మంది ప్రతినిధులు వచ్చి బిహార్ ఎన్నికలను పరిశీలించారు" అని జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణలోని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు, ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ అధికారులు, సిబ్బందికి సంబంధించిన అంశాలను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్‌కుమార్ శర్మ, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, రాష్ట్ర ఉప ఎన్నికల అధికారి హరిసింగ్ పాల్గొన్నారు.

### బీఎల్‌వోల ప్రశ్నలకు సమాధానాలు

ఈ సమావేశంలో బీఎల్‌వోలు అడిగిన పలు ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సమాధానాలిచ్చారు. "పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉండడానికి స్థానిక ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణం. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటుహక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారు. దేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టప్రకారమే జరుగుతున్నాయి. ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందే. వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలోనే ఓటింగ్‌ను కలిగి ఉండాలి. బీఎల్‌వోల గౌరవ వేతనం రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు పెంచాం. ఆధార్ కార్డు అనేది కేవలం ఐడెంటిటీ కార్డు మాత్రమే. ఇది దేశ పౌరసత్వాన్ని, పుట్టిన తేదీని ధ్రువీకరించే కార్డు కాదు. ఓటరు నమోదులో ఆధార్ కార్డు ఒక ఆప్షన్ మాత్రమే" అని సీఈసీ వివరించారు.

# ప్రమాణ స్వీకారానికి సర్పంచ్ ,వార్డు సభ్యులు దూరం?

**తెలుగు వెలుగు , కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 22, 2025)**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, వాంకడి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ,ఏడుగురు వార్డు సభ్యులు సోమవారం రోజు నిర్వహించిన ప్రమాణ స్వీకారానికి కార్యక్రమానికి గైరాజరైనారు. అధికారులు, ఉప సర్పంచ్ ,ఆరుగురు వార్డు సభ్యులతోనే ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తి చేశారు. వాంకిడి మేజర్ గ్రామపంచాయతీలో 14 వార్డులు ఉండగా, ఏడుగురు చొప్పున ఇరువర్గాలకు సంబంధించిన వ్యక్తులు వార్డు సభ్యులుగాఎన్నికైనారు. ఉప సర్పంచ్ ఎందుకు సందర్భంగా గందరగోల పరిస్థితులు నెలకొన్నాయి. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ స్వయంగా పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు దీపక్ ముండె ను ఉప సర్పంచ్ గా నియామక పత్రం అందజేశారు. దీనిని వ్యతిరేకించిన మరో వర్గం నాయకులు ఆందోళన చేపట్టగా, పోలీసులు వారిని అక్కడ నుండి వెలగొట్టారు. వారంతా డి.సి.సి. మాజీ అధ్యక్షుడు విష ప్రసాద్ రావు వద్దకు వచ్చి , ఆయన ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఉప సర్పంచ్ ఎన్నిక అక్రమంగా జరిగిందంటూ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారుల విధులలో తాను తల దూర్చలేనని తెలియజేశారు. ఎన్నికల అధికారుల నిర్ణయమే తుది నిర్ణయం అని ఆయన తెలిపారు. దానితో వారు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నుఆశ్రయించినట్లు సమాచారం. కాగా సోమవారం రోజున నిర్వహించిన ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కాలేమని అధికారులకు వారు తెలియజేసినట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు అందిన తర్వాతనే ప్రమాణ స్వీకారం కు హాజరవుతామని లేనియెడల 8 రోజుల తర్వాత ప్రమాణ స్వీకారం చేస్తామని తెలిపినట్లు సమాచారం. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా విభేదాలు రావడంతో సోమవారం నాటి ప్రమాణ స్వీకారానికి హాజరు కాక పోవడంపై స్థానిక ప్రజలలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఆదిలోనే వర్గ విభేదాలు వలన, ఐదేళ్ల పంచాయతీ అభివృద్ధి ఏ విధంగా ఉంటుందోనని ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూలను కాదని సర్పంచ్ వాడు సభ్యులు గౌరవించకుండా ప్రవర్తించడంపై పలు విమర్శలు వెలువడుతున్నాయి.

## నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్ కమిటీ అధ్యక్ష ఎన్నికలు

**మందమర్రి, డిసెంబర్ 22 (తెలుగు వెలుగు ):**



పట్టణ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మార్కెట్ కమిటీ అధ్యక్ష ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని, ఒక వ్యక్తి కి అనుకూలంగా సంబంధిత ఎన్నికల కమిటీ, గవర్నర్ బాడీ నడుచుకుందని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని వ్యాపార కమిటీ అధ్యక్ష ఎన్నికల పోటీదారుడు మాయ రమేష్ తెలిపారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాయ రమేష్ మాట్లాడుతూ, వ్యాపార కమిటీ నిభందనలకు విరుద్దంగా ఎలాంటి వ్యాపార సముదాయాలు లేని నిర్వహకులను ఓటరు లిస్టులో చేర్చి ఎన్నికలలఛ పూర్తిగా అవకతవకలకు పాల్పాడ్డారని ఆరోపించారు. ఒక షాప్ కు ఒక ఓటు అనే నిభందన ఉన్నా దానిని ఉల్లంగించారని, కొందరికి షాప్ లు లేనప్పటికి షాప్ లు ఉన్నట్లుగా, షాప్ లు ఉన్నా ఎలాంటి వ్యాపారాలు చేయని వారికి ఓటు హక్కు కల్పించి ఇష్టరాజ్యాంగ వ్యవహరించారని అన్నారు. గవర్నర్ బాడీ, ఎన్నికల కమిటీ సభ్యులు దొంగ ఓట్లు చేర్చడంలో తమ వంతు సహకారం అందించారని తెలిపారు. దీనిపై సంబంధిత ఎన్నికల కమిటీ సభ్యులు, గవర్నర్ బాడీ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాధు చేయనున్నట్లు తెలిపారు. అలాగే అధ్యక్ష ఎన్నిక చెల్లుబాటుపై కోర్టు లో కేసు వేసి న్యాయ పోరాటం చేయనున్నట్లు తెలిపారు.

# అక్రిడిటేషన్ జీవో జారీ చేసిన ప్రభుత్వం.

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 22,2025**
రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (252) జారీ చేసింది.

**కొత్త నిబంధనల ముఖ్యాంశాలు:**

**1. అక్రెడిటేషన్ కమిటీల కాలపరిమితి:**
రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయి.

**2. అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు:**
» **అక్రెడిటేషన్ కార్డు: ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుంది.**
» **మీడియా కార్డు: డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి.**

**3. డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు:**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారు.

**4. ఎలిజిబిలిటీ క్రైటీరియా:**
» **న్యూస్ పేపర్లు: కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. పి ఆర్ జి ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.**
» **ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి.**
» **జర్నలిస్టుల అర్హత: స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి.**
**- నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.**

**5. ఫ్రీలాన్స్ & వెటరన్ జర్నలిస్టులు:**
15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కమిటీల నిర్మాణం:**
» **రాష్ట్ర కమిటీ మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.**

» **జిల్లా కమిటీ (DMAC): జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.**

**నిబంధనల ఉల్లంఘన జరిగితే:**
అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ. 250 చెల్లించాల్సి ఉంటుంది.

# జనవరి తర్వాతే ఎన్నికలు!

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 22, 2025**

» **వచ్చేనెల చివరి వరకు ఎలాంటి ఎలక్షన్స్ ఉండవు!**
» **వచ్చే నెల మొత్తం ఓటరు జాబితా సవరించే అవకాశం**
» **అది పూర్తయ్యే వరకు ఎన్నికలు సాధ్యం కాదని స్పష్టీకరణ**
» **గతంలో నమోదైన కోర్టు కేసులతో ఎలక్షన్ కమిషన్ అప్రమత్తం**
» **జులైలో చివరి సారిగా ఓటరు జాబితా సవరణ**
» **ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్ కోసం నేతల ఎదురుచూపులు**

పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్ కోసం నేతలు ఎదురుచూస్తున్నారు. త్వరలోనే ఎన్నికలు జరుగు తాయని అందరూ భావిస్తున్నారు. కానీ, జనవరి చివరి వరకు ఎలాంటి ఎలక్షన్స్ నిర్వహించే అవకాశం లేదని రాష్ట్ర ఎన్నికల అధికారులు సంకేతాలు ఇస్తున్నారు. ఓటరు జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘం జనవరి మొదటి వారంలో విడుదల చేసే ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకొని ఓటరు లిస్టును తయారు చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. దీని ఆధా రంగానే ఆఫీసర్లు ముందుకెళ్తున్నారు. అప్పటి వరకు ఎలాంటి ఎన్నికలూ నిర్వహించే అవకాశంలేదని చెబుతున్నారు. చట్ట పరంగా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సి ఉంటుందని, లేని పక్షంలో కోర్టు కేసులను ఎదుర్కోవాల్సి ఉంటుందనే ఉద్దేశంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**మున్సిపాలిటిల్లోనూ సవరణ**

మున్సిపాలిటిల్లోనూ ఓటరు జాబితాను సవరిం చాల్సి ఉంది. అయితే ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇంత వరకు వార్డుల విభజన వివరాలు పంపించలేదని తెలిసింది. వార్డుల విభజన పూర్తయినట్టు సమాచారం అందిస్తే కానీ ఎన్నికల సంఘం వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేసేందుకు అవకాశంఉంటుంది జులైలో ఓటరు జాబితా తయారు చేసిన తర్వాత డిసెంబర్లో ఎన్నికలు నిర్వహిం చారు. ఈ మధ్య పేరు నమోదు చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని చట్టంలోనూ ఉంది. దీంతో కొందరు కోర్టుకు వెళ్లారు. ఇలా 50 వరకూ కేసులు నమోదయ్యాయి. ఇది ఉద్దేశ పూర్వకంగా జరగకపోయినా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం, కోర్టు ఆదేశాలతో నోటిఫికేషన్ రద్దు కావడం, సర్పం చ్ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటరు జాబితా సవరించడం సాధ్యం కాలేదు. ఈసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగ కుండా అధికారులు జాగ్రత్తలు తీసు కుంటున్నారు.

**జులైలో చివరి సారిగా ఓటరు జాబితా సవరణ**

గత జులై నెలలో రాష్ట్ర ఎన్నికల సంఘం చివరి సారిగా ఓటరు జాబితాను సవరించింది. ఆ తర్వాత సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తిరిగి కోర్టు ఆదేశాలతో నోటిఫికేషన్ రద్దు కావడం, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో ఓటరు జాబితాను సవరించడం సాధ్యం కాలేదు. 2026 జనవరి మొదటి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఓటరు జాబితాను ప్రకటిం చగానే ఆ జాబితా ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరనుంది. అక్కడి నుంచి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని, ఆ తర్వాత సవరణకు షెడ్యూల్ ప్రకటిస్తారని సమాచారం. ఇలా జనవరి మూడో వారం వరకు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిసింది. ఓటరు జాబితా సవరణ తర్వాతే పోలింగ్ స్టేషన్లను ఖరారు చేయనున్నారు.

**జాబితా సవరిస్తేనే ఎలక్షన్స్..**

ఓటరు జాబితా సవరించకుండా ఎన్నికలు నిర్వహించడం సాధ్యం ఎ న్నికల అధికారులు స్పష్టం చేస్తున్నా రు. ఒక వేళ ఎలక్షన్స్ నిర్వహిస్తే కో ర్టుల ద్వారా ఇబ్బందులు ఎదురవుతా యని, చట్ట పరంగానూ ఇక్కట్లు ఉం టాయని ఆఫీసర్లు స్పష్టం చేస్తున్నారు.

# తెలంగాణలో పది లక్షల జనాభాకు 150 వైద్య సీట్లు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 22,2025**
**జాతీయ సగటుకన్నా ఇది రెట్టింపు**

**పార్లమెంటు స్టాండింగ్ కమిటీ నివేదిక వెల్లడి**
దేశంలో పది లక్షల జనాభాకు సగటున 75 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా..దీనికి రెట్టింపు సంఖ్యలో తెలంగాణలో ప్రతి పది లక్షల జనాభాకు 150 వైద్యవిద్య సీట్లు ఉన్నాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవలే రాజ్యసభకు అందజేసిన నివేదికలో వెల్లడించింది. తెలంగాణతో పాటు, కర్ణాటక, తమిళనాడువంటి రాష్ట్రాల్లో జాతీయ సగటుకన్నా రెట్టింపు సంఖ్యలో సీట్లు ఉండగా..కొన్ని రాష్ట్రాల్లో పది లక్షల జనాభాకు కేవలం 50 సీట్లే ఉన్నాయని, ముఖ్యంగా బిహార్‌లో మిలియన్ జనాభాకు కేవలం 21 సీట్లు మాత్రమే ఉండటం సరైన విధానం కాదని కమిటీ స్పష్టం చేసింది. తక్కువ సీట్లు ఉన్న రాష్ట్రాల్లోనే కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు 'జాతీయ వైద్య కమిషన్' (ఎన్ఎంసీ) ప్రాధాన్యత ఇవ్వాలంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ఇప్పట్లో కొత్త యూజీ వైద్య కళాశాలలు వచ్చే అవకాశం లేదని ఈ నివేదిక చెబుతోంది.

**వైద్యులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలో తీసుకురావాల్సిన సంస్కరణలపై 2024 ఫిబ్రవరి 9న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన 157వ నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఇందులో 35 సిఫార్సులు చేయగా వీటిల్లో 16 సిఫార్సులను ఆమోదించి తాజాగా కమిటీ 167వ నివేదికలో వెల్లడించింది. అందులో ముఖ్యమైనవి కొన్ని..
దేశవ్యాప్తంగా వైద్యులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి వారికి అవసరమైన నైపుణ్యాలపై శిక్షణనివ్వాలి. ఎంబీబీఎస్ కళాశాలల్లో 250 వరకు సీట్లు గరిష్ఠంగా ఉండేవి. 50 నుంచి 150 వరకు మాత్రమే సీట్లు అందుబాటులో ఉండాలి. దీని వల్ల వైద్యవిద్య నాణ్యత మెరుగుపడుతుంది.
పేద విద్యార్థులకు వైద్యవిద్యను చేరువ చేసేందుకు బోధనాసుపత్రుల్లో పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్(పీపీపీ) విధానంలో వారికి స్కాలర్‌షిప్‌లివ్వాలి.
ఎంబీబీఎస్‌లో ఆటిట్యూడ్, కమ్యూనికేషన్ పరీక్ష పెట్టాలి. అందులో ఉత్తీర్ణులయితేనే కోర్సు చేసేందుకు అర్హులు కావాలి. వైద్య విద్య సీట్ల పెంపుతో పాటు, విద్యా ప్రమాణాల నాణ్యత, జాతీయ వైద్య కమిషన్ తీసుకొచ్చిన సంస్కరణలనూ తాజా నివేదికలో పొందుపరిచారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

» **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22 (తెలుగు వెలుగు ):**
జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 129. 25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23. 75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



**మందమర్రి, డిసెంబర్ 22 (తెలుగు వెలుగు ):**
పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, భారతీయ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ అమూల్యమైన సేవలు అందించారని కొనియాడారు. గణిత ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత, తిరుమల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు
పాల్గొన్నారు.

# దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒక్కరోజు వేతనాన్ని చెల్లించాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22 (తెలుగు వెలుగు ):**
జిల్లాలోని దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒక్కరోజు వేతనాన్ని చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు సభ్యుల రెండో విడత ఎన్నికల్లో జిల్లాలోని దేవాపూర్ సిమెంట్ కంపెనీ యజమాన్యం ఎన్నికల రోజున వేతనంతో కూడిన సెలవు దినాన్ని ప్రకటించకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒకరోజు వేతనాన్ని అదనంగా చెల్లించకపోతే కార్మికులతో కలిసి బహుజన సమాజ్ పార్టీ ఉద్ధమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, సామాజిక నాయకులు పెరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4881కేసులు పరిష్కారం.

» **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**




**హనుమకొండ డిసెంబర్ 22 (తెలుగు వెలుగు )**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, ఆదివారం నిర్వహించిన లోక్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 4881 కేసులు పరిష్కరించబడ్డాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 82 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.
ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -700, ఈ పెట్టి కేసులు -1669, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2291, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు 61 పరిష్కారం కాగా, సైబర్ కేసులు 159 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 82,65,306/- రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. అత్యధిక కేసులను పరిష్కరించిన విషయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ 6వ స్థానంలో నిలవగా, ఎఫ్.ఐ.ఆర్ కేసుల్లో 4 స్థానం సాధించింది. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.
అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు-వెలుగు
మంగళవారం డిసెంబర్ 23 2025

# ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో విద్యార్థులకు పథకాలు

**- వేములవాడ ఓకినవా విద్యార్థుల ప్రతిభ**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు వెండి, కాంస్య పథకాలు సాధించారు. ఆదివారం పెద్దపెల్లి జిల్లా రామగుండం శ్రీనివాస గార్డెన్లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ ఇంటర్ స్టేట్ కరాటే పోటీలను రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. కుమితే విభాగాలలో సిహెచ్. సూర్య జయచంద్ర, అఖిల్, కటాస్ విభాగంలో రోనిత్ బంగారు, కుమితే కటాస్ విభాగంలో బొడిగె క్రాంతి వెండి, కటాస్, కుమితే విభాగంలో రానా విరాట్ కాంస్య, గ్రి షిత్ కుమార్, జశ్వంత్, విహాన్ కుమార్, రిశ్వంత్ కు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ఒకినావా అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఎస్.శ్రీనివాసన్, డిప్యూటీ గ్రాండ్ మాస్టర్లు కె. వసంత్ కుమార్, సంపత్ కుమార్, మొండయ్య అభినందించారు. జట్టు మేనేజర్లుగా వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనికరపు రాజశేఖర్, ఎం. తిరుపతి పాల్గొన్నారు.

# లయన్స్ ప్రగతి ఉచిత కంటి శిబిరం

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 22:**



ఎన్టీపీసీ సాయి సేవా సమితిలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సుమారు 93 మంది హాజరవగా, రేకుర్తి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ పరీక్షలు నిర్వహించారు. 45 మందికి ఆపరేషన్ అవసరమవగా.. అందులో 12 మందికి అధిక బీపీ, షుగర్ ఉన్నట్లు గుర్తించారు. మిగతా 33 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో పంపించినట్లు నిర్వాహకులు తెలిపారు. వీరికి రక్త పరీక్షలు చేసి, మంగళవారం ఉదయం కంటి ఆపరేషన్లు చేస్తారని వివరించారు. వైస్ ప్రెసిడెంట్ పసుల ప్రకాష్, సెక్రటరీ దొండపాటి మహేందర్ రెడ్డి, ట్రెజరర్ గాదంశెట్టి రాజు మాట్లాడుతూ.. ఇంత మందికి మెరుగైన కంటి చూపును రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో తమ క్లబ్ ద్వారా అందించడం ఆనందంగా ఉందని, అలాగే వచ్చిన వారందరికి కూడా ఉచిత భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ నార్ల ప్రసాద్, గోపాల్ రావు, తంగెడ రమణారావు, కోదాటి ప్రవీణ్, గుండెటి కిషోర్, అనిల్ రావు, బుర్ర దేవేందర్, కొమురవెల్లి రాహుల్, జాడి రాజేష్, రాంపెల్లి శ్రీనివాస్, ఈదునూరి శంకర్, సాయిసేవా సమితి నిర్వాహకులు అశోక్ రెడ్డి, వేణు, నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేదం ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 22**






రాంనగర్ లోని వేదం ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం చాలా ఘనంగా జరిపారు. విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారుచేసి మ్యాథమెటిక్స్ గురించి చాలా క్లుప్తంగా వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ అనేది ఒక సబ్జెక్టుగా కాదని మన జీవితంలో ఒక భాగం అని మాథెమాటిక్స్ లేకపోతే జీవన గమనం లేదని ఏది నిర్మించాలన్న ఏది తయారు చేయాలన్న ప్రతి అంశంలోనూ మ్యాథమెటిక్స్ ఇమిడి ఉంటుందని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించుకునే ఈ గణిత దినోత్సవం మనకు ఎంతో సూచిస్తుందని శ్రీనివాస రామానుజన్ నెంబర్ 1729 ఆకృతిలో విద్యార్థులను నిల్చోబెట్టి విద్యార్థులకు ఈ నెంబర్ పై క్లుప్తంగా అవగాహన కల్పించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపకలను ప్రధానం చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన గణిత ఎగ్జిబిషన్ ని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 22:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి సోమవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్.ఐ. సంధ్యారాణిని అడిగి తెలుసుకున్నారు. డిసీపీ పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీలు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ. సంధ్యారాణి ఉన్నారు.

# కంటి ఆరోగ్యంపై అవగాహనకు పెద్దపీట

**- కేజీబీవీలో కంటి వైద్య శిబిరం - పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 22**





జాతీయ వంధ్యత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) టీం-బీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. బాలికల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు సంరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు సందర్శించి, కంటి పరీక్షల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఆయన, కంటి ఆరోగ్యం మన జీవితంలో ఎంత ముఖ్యమో వివరించారు. చిన్న వయస్సులోనే కంటి చూపు లోపాలను గుర్తించి చికిత్స చేయించుకుంటే భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని తెలిపారు.

డాక్టర్ చందు మాట్లాడుతూ, కంటి చూపు సమస్యలు రాకుండా ఉండాలంటే రోజువారీ ఆహారంలో పోషక విలువలు అధికంగా ఉండే పదార్థాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. ఆకుకూరలు, గుడ్లు, చిలగడ దుంపలు, క్యారెట్లు, విటమిన్-సి అధికంగా ఉండే నిమ్మకాయలు, బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, చిక్కుళ్ళు వంటి ఆహారం తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడటమే కాకుండా శరీర ఆరోగ్యం కూడా బలపడుతుందని వివరించారు. మొబైల్ ఫోన్లు, టీవీలు ఎక్కువసేపు చూడటం వల్ల కంటి అలసట పెరుగుతుందని, అవసరమైనప్పుడు మాత్రమే వాటిని వినియోగించాలని సూచించారు.

ఎవరికైనా కంటి చూపులో స్వల్ప సమస్యలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల సూచన మేరకు కంటి పరీక్షలు చేయించుకోవాలని, కళ్ల సంరక్షణలో ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని విద్యార్థినులకు హితవు పలికారు. కంటి సమస్యలను దాచకుండా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.

ఈ కంటి వైద్య శిబిరంలో మొత్తం విద్యార్థినులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించగా, దృష్టిలోపం ఉన్న 20 మంది విద్యార్థినులను గుర్తించి, వారికి ఉచిత కంటి అద్దాల కోసం ఆర్డర్లు నమోదు చేశారు. త్వరలోనే వారికి కంటి అద్దాలు అందజేసి, వారి చదువుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని వైద్య బృందం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ మొగిలి, ఆప్తమాలిక్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌లు కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుప్రియ శిబిరం నిర్వహణకు పూర్తి సహకారం అందించారు. ఫార్మసిస్ట్ పుష్పాంజలి, ఏఎన్ఎంలు ప్రమీల, ప్రభావతి తదితరులు శిబిరం విజయవంతానికి కృషి చేశారు.

మొత్తంగా జమ్మికుంట కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరం విద్యార్థినుల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే కాకుండా, సమాజంలో నివారించదగిన కంటి సమస్యలపై చైతన్యం కలిగించేలా సాగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌బీఎస్‌కే వంటి కార్యక్రమాలు బాలబాలికల ఆరోగ్య భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంటలో ఘనంగా గణితమేళా

**- రామానుజన్ జయంతి సందర్భంగా 125 గణిత నమూనాలు - విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 22**





జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డిసెంబర్ 22, 2025 సోమవారం నాడు మహానీయుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణితమేళా పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థుల సృజనాత్మకతతో కళకళలాడేలా చేసింది.

ఈ గణితమేళాలో పాఠశాల విద్యార్థులు వివిధ తరగతులకు చెందిన సుమారు 125 గణిత నమూనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. సంఖ్యలు, ఆకారాలు, గణిత సూత్రాలు, దైనందిన జీవితంలో గణిత వినియోగం వంటి అంశాలపై రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణితాన్ని కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రయోగాత్మకంగా ఎలా అర్థం చేసుకోవచ్చో విద్యార్థులు ఈ నమూనాల ద్వారా వివరించారు.

అదేవిధంగా విద్యార్థులు గణిత అంశాలతో అందమైన గణిత ముగ్గులు వేసి సందర్శకులను మంత్రముగ్ధులను చేశారు. గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలను తిలకించి హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే గణితంపై ఇంత లోతైన అవగాహన కలిగిన విధానాన్ని చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో తార్కిక ఆలోచన, సృజనాత్మకత పెంచుతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ గణితమేళా కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి, డాక్టర్ చిట్టి రెడ్డి, శ్రీనివాస రెడ్డి, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, పాకాల రవీందర్ రెడ్డి, సభ్యులు చదువు కిరణ్ కుమార్ రెడ్డి, మామిడి ఐలయ్య, దొంతుల రాజకుమార్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మాట్లాడుతూ, గణిత శాస్త్రం విద్యార్థుల మేధస్సును పదును పెట్టే ముఖ్యమైన అంశమని, రామానుజన్ వంటి మహానుభావుల జీవితాలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. గణితాన్ని భయపడకుండా, ఆసక్తిగా నేర్చుకునే వాతావరణాన్ని పాఠశాలలో కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ%-%విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణిత దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. మొత్తం మీద శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంటలో నిర్వహించిన ఈ గణితమేళా విద్యార్థుల్లో గణితంపై ప్రేమను పెంపొందించడమే కాకుండా, రామానుజన్ జయంతిని సార్థకంగా నిలిపింది.

# కొండగట్టు ఆలయ భూములు అంజన్నకే చెందాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 22**






జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన భూములు పూర్తిగా దేవాలయానికే చెందాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, కొంతకాలంగా కొండగట్టు ఆలయానికి చెందిన భూములను ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూములుగా గుర్తిస్తూ మార్కింగ్ చేయడం వల్ల ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయం ఈవో అనుమతి లేకుండా దేవ భూముల చుట్టూ హద్దులు ఏర్పాటు చేయడం తగదని, వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

అలాగే కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేసే భక్తులపై కొంతమంది హేళన చేయడం, ఇబ్బందులకు గురిచేయడం జరుగుతోందని, దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములన్నీ దేవాలయ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆలయానికి చెందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

దీనికి స్పందించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, ఆలయ అభివృద్ధి కోసం అవసరమైతే అదనంగా దేవస్థానానికి ఎంత భూమి అయినా సంబంధిత అధికారులతో చర్చించి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే భూములను ఎవరికి అప్పగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

కొండగట్టు ఆలయ ఈవో , డీఎఫ్ఓ, ఆర్డీఓ కు కూడా వినతిపత్రం అందజేయగా, వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ, భూములన్నీ ఆలయ అభివృద్ధి కోసమే వినియోగిస్తామని, అవసరమైతే భూములు తీసుకుంటామని కానీ వదిలే ప్రసక్తి లేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న
జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, జగిత్యాల నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్, కార్యదర్శి వడ్లగట్ట భూమేష్, ఎదురుగాట్ల పరంధాం, అనుపురం శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేటతుల్లితో స్వామికి ఊరేగింపు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**



అయ్యప్ప విగ్రహానికి అయ్యప్ప భక్తులు పేటతుల్లితో స్వామివారికి సోమవారం ఘనంగా ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. గోదావరిఖని గౌతమి నగర్ లోని అయ్యప్ప దేవాలయంలోని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ సీనియర్ పూజారి అనుముల భద్రయ్య స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేపట్టి దేవాలయం నుంచి రథయాత్ర కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప భక్తులు పేటతుల్లి ఆడుతూ ఒకరినొకరు రంగులు పూసుకొని గౌతమ్ నగర్ నుంచి గంగానగర్ వరకు నృత్యాలు చేసుకుంటూ స్వామివారికి చక్రస్నానం చేయించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక నమస్కారాలు చేపట్టి ఆలయానికి తీసుకువచ్చారు.

# తనుగుల గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

**– గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలి – జక్కే వీరస్వామిగౌడ్**





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 22**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ, గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకుడు జక్కే వీరస్వామిగౌడ్ ఘనంగా సన్మానించారు. తన స్వగ్రామమైన తనుగులలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన జక్కే కిరణ్ గౌడ్‌తో పాటు ఉప సర్పంచ్ అంబాల సరిత రజినీకాంత్, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని ఈ సందర్భంగా వీరస్వామిగౌడ్ పేర్కొన్నారు.

సన్మాన కార్యక్రమంలో జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతూ గెలుపు%–%ఓటములు ప్రజాస్వామ్యంలో సహజమని, గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పును అందరూ గౌరవించాలని సూచించారు. రాజకీయ భేదాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పనిచేస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. తనుగుల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.

ప్రస్తుత రోజుల్లో రాజకీయాలు కొంతవరకు కలుషితమవుతున్నాయని, దీనిని యువత గమనించాలని అన్నారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న వ్యక్తిగత స్వేచ్ఛ అని, దాన్ని విలువైన ఆయుధంగా భావించాలని తెలిపారు. డబ్బుకు ఓటు అమ్ముకునే పరిస్థితి మారాలని, ప్రజలు ఆలోచించి, మంచి నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నప్పుడే గ్రామం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని హితవు పలికారు.

మంచి నాయకత్వం ఏర్పడితేనే గ్రామాల్లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతాయని, నూతన పాలకవర్గం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిజాయితీగా సేవ చేయాలని వీరస్వామిగౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ సంఘ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తనుగుల గ్రామ అభివృద్ధికి ఈ పాలకవర్గం కొత్త దిశ చూపుతుందన్న ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

# గుంటూరు పల్లె సర్పంచి మాజీ సైనికుల సన్మానం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**



అంతర్గం మండలం గుంటూరు పల్లె సర్పంచిగా గెలుపొంది సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన మాజీ సైనికుడు హరినాద్ రెడ్డిని మాజీ సైనికులు సన్మానించారు. శాలువాలు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎస్.గంగరాజు, తోటి మాజి సైనికులు ఈ.శ్రీనివాస్, ఎస్.నాగరాజు, రవీందర్, వి,మహేందర్, ఎన్.బాలకృష్ణ, ఎస్.శ్రీనివాస్, లక్ష్మణ్ సింగ్ ఠాగూర్, మరుగా చారి, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి కాకా

**– ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కాకా వెంకటస్వామి 11వ వర్ధంతి సందర్భంగా జియం ఆఫీస్ వద్ద గల కాకా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ఎంతో మంది నిరుపేదలకు గూడు కల్పించిన తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ కేంద్ర మంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాకా వెంకటస్వామి ప్రజాహిత సేవలతో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా వారికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ట్రైనీ విద్యార్థుల నైపుణ్యం ప్రశంసనీయం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 22**

జమ్మికుంట కెవికె సందర్శనలో సృజనాత్మకతను చాటిన శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు

నమూనా చిత్రపటంతో ఆకట్టుకున్న యువత %–% హర్షం వ్యక్తం చేసిన ప్రజలు




జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ను హన్మకొండ శ్రీ చైతన్య కళాశాల ట్రైనీ విద్యార్థులు సోమవారం సందర్శించారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన ఈ అధ్యయన పర్యటన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికి తీసింది.

కెవికె కార్యకలాపాలపై అవగాహన

ఈ సందర్భంగా విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రంలో అమలవుతున్న వ్యవసాయ ఆధునిక పద్ధతులు, రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పరిశోధనా విధానాలు తదితర అంశాలపై అవగాహన పొందారు. వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు విద్యార్థులపై విశేష ప్రభావం చూపించాయి.

మోత్కులగూడెంలో జమ్మికుంట నమూనా చిత్రపటం

మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో విద్యార్థులు జమ్మికుంట పట్టణ నమూనా చిత్రపటం (మోడల్ డ్రాయింగ్/డిజైన్) ను రూపొందించారు. పట్టణ అభివృద్ధి, రహదారులు, హరిత ప్రదేశాలు, ప్రజావసర మౌలిక వసతులను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ నమూనా చిత్రపటం అందరి దృష్టిని ఆకర్షించింది.

ప్రజల హర్షాతిరేకం

విద్యార్థుల చేతుల మీదుగా రూపుదిద్దుకున్న నమూనా చిత్రపటాన్ని చూసిన గ్రామస్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. యువతలో ఇంతటి ఆలోచనా శక్తి, కళాత్మకత ఉండడం ఆనందకరమని కొనియాడారు. గ్రామాభివృద్ధిపై విద్యార్థులు చూపిన అవగాహన అందరినీ ఆశ్చర్యపరిచింది.

సృజనాత్మకతకు ప్రశంసలు

విద్యార్థుల సృజనాత్మకతను, నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ,

"ఈ తరహా శిక్షణా పర్యటనలు విద్యార్థుల ఆలోచనలను విస్తరింపజేస్తాయి. సమాజానికి ఉపయోగపడే దృక్పథం యువతలో పెంపొందుతుంది"

అని అభినందించారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాభావం, సమాజంపై అవగాహన మరింత పెరిగిందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అనుభవం అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చేస్తాయని పేర్కొన్నారు.

భవిష్యత్‌కు దారి చూపిన కార్యక్రమం

ఈ అధ్యయన పర్యటన విద్యార్థులకు మాత్రమే కాకుండా గ్రామస్తులకు కూడా ప్రేరణనిచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు. యువత ఆలోచనలు గ్రామ, పట్టణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.

# జాతీయస్థాయిలో సంతోష్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**



జాతీయ స్థాయి యోగ చాంపియన్ షిప్–2025లో ఆర్ఎఫ్ సిఎల్ లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు ఉత్యం సంతోష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. మంచిర్యాల జిల్లాలోని సోమగూడెంలో ఇండియన్ యోగా స్కూల్ ఆధ్వర్యంలో నేషనల్ లెవెల్ యోగ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ సంతోషం, సన్మానించి జ్ఞాపికను ప్రధానం చేశారు. యోగాలో బంగారు పతకం సాధించిన సంతోష్ ను పాఠశాల ప్రిన్సిపాల్ రవి, డీన్ రమేష్,సి బ్యాచ్ బాధ్యులు ప్రశాంతిలు ప్రత్యేకంగా అభినందించారు.

# మంగల్పర్తి సర్పంచ్ బాలయ్య గారి సంధ్య రామకృష్ణ రావు

- ఉపసర్పంచ్ గట్టి కింది చంద్రయ్య
- 10 మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం
- మరోసారి అవకాశం ఇచ్చారు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను
- సర్పంచ్ సంధ్య రామకృష్ణారావు



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 22**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం, మంగళపర్తి గ్రామ సర్పంచ్ గా తాను గతంలో ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా పరిపాలన చేశానని గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో రిజర్వేషన్ల పర్వంతో మహిళలకు రావడంతో తన సతీమణిని బరిలో ఉంచానని తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు మంగళపర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని అదే విధంగా మరోసారి ఆయననే ఉంటే మంగలపర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని ఉద్దేశంతోనే ఏకగ్రీవంగా ఎన్నుకొని సోమవారం నాడు ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని ఏకగ్రీవ సర్పంచ్ సంధ్య రామకృష్ణారావు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మళ్లీ ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్న మంగళపర్తిగ్రామ ప్రజలకు మరింత రుణపడి ఉన్నానేమోనే సంకల్పంతో గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తాను తీర్చడానికి తన సొంత ఖర్చులైనా పెట్టి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గతంలో సర్పంచ్ పదవి కాలనుసారం నిరుపేద ప్రజలకు ఎటువంటి బాధలు శుభకార్యాలు అశుభకార్యాలకు తన సొంత ఖర్చుతో ఎంతో కొంత సహాయం చేశానని ఆ సహాయమే మళ్లీ మమ్మల్ని సర్పంచ్ గా ఏక గ్రీవం చేయడం అంటే మాటలు కాదు అని నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అదే పార్టీలో ఉంటూ పార్టీ పరువు ప్రతిష్టలు కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధి కోసమే తాను పాటుపడి ఉంటానని మా తోటి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలుకూడా వారి సహకారం కూడా ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశలోకి తీసుకు వెళ్లడమే నిరంతర కృషి చేస్తామని గ్రామంలోని మురికి కాలువలు వీధిలైట్లు రహదారులు సిసి రోడ్లు ఎన్నో పనులు చేస్తామని మంగల్పర్తి గ్రామ అభివృద్ధి చేయడమే తన కర్తవంగా భావించి అందరి మన్ననాలతో తాను ముందుకు వెళ్లి ప్రభుత్వము నుండి మన గ్రామ పంచాయతీకి రావలసినటువంటి అభివృద్ధి పనులను వచ్చే విధంగానే తాను కృషి చేస్తాననిసదా మీ శ్రేయస్సు కోరే మీ మంగళపర్తి సర్పంచ్ సంధ్య రామకృష్ణ రావు అని ఆయన తెలియజేశారు

# సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి.వెంకటస్వామి జీవితం నిదర్శనం

**– అదనపు డీసీపీ కె. శ్రీనివాస్**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**

కాకా జి.వెంకటస్వామి వర్ధంతి వేడుకలను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్ ) కె.శ్రీనివాస్, పోలీస్ అధికారులు గాంధీ గారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి.వెంకటస్వామి జీవితం నిదర్శనం అన్నారు. సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ ఓ శ్రీనివాస్, పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సూపరడెంట్స్ ఇంద్రసేన, సందీప్, సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు

## మారం జగదీశ్వర్ హెచ్చరిక

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 22**

కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను జిల్లా జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు %–% ఓపీఎస్ పునరుద్ధరణ తదితర పెండింగ్ సమస్యలపై విపులంగా ప్రస్తావన తీసుకొచ్చారు.



ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, గతంలో ఉద్యోగుల కోసం ప్రభుత్వం ద్వారా రూ.4,000 కోట్లను ఇప్పించామని, త్వరలోనే మరో రూ.700 కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు, అలాగే సరెండర్ లీవ్ చెల్లింపులకూ చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగుల పెండింగ్ బిల్లులు నెలకు సగటున రూ.700 కోట్లు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని నియంత్రించేందుకు నెలకు కనీసం రూ.1,500 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు.

అలాగే, ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా కసరత్తు చేస్తోందని, వచ్చే వారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, అందులోనే హెల్త్ కార్డులపై స్పష్టమైన ప్రకటన చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా జేఏసీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో, ఆవేదనతో ఉన్నారని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, పిల్లల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయని రాష్ట్ర జేఏసీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ పరిస్థితిని తక్షణమే పరిష్కరించాలని కోరారు.

దీనిపై స్పందించిన మారం జగదీశ్వర్ ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కార్యాచరణ ప్రకటిస్తామని, ఇది చాలా సీరియస్ అంశమని, ప్రభుత్వం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దని, ఉద్యమాలు మాకు కొత్తకాదు అని గట్టిగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు శ్రీ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కన్వీనర్, పీజీవోల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, పీఆర్టీయూ అధ్యక్ష కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, గోనె శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, శ్యాం కుమార్, విద్యాసాగర్, దివాకర్ తదితర వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

**– నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి పథంలో పోతేనే దేశం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో నూతన సర్పంచ్,పాలకవర్గాల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సర్పంచ్ పాలకవర్గం గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల మనసు గెలుచుకోవాలని, రాజీవ్ గాంధీ ఢిల్లీ నుండి పంచాయితీలకు నేరుగా నిధులు వచ్చేలా చేశారని, ప్రభుత్వం పక్షాన ఎల్లపుడు అండగా ఉంటామని, నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు





**తెలుగు వెలుగు ప్రతినిధి - మెదక్ నర్సాపూర్**

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని బీవీఆర్ఐటీ విష్ణు ఉన్నత పాఠశాలలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గణిత శాస్త్రంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించడంతో పాటు, మహనీయుడు శ్రీనివాస రామానుజన్ చేసిన విశేష సేవలను గుర్తు చేసేలా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
కార్యక్రమం ప్రారంభంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణం అంతటా గణిత శాస్త్రానికి సంబంధించిన పోస్టర్లు, చార్టులు, నమూనాలతో ప్రత్యేకంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణితశాస్త్ర విద్యార్థి మహేందర్, ప్రముఖ యూట్యూబర్ మరియు అనుభవజ్ఞుడైన గణిత ఉపాధ్యాయుడు రవిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణిత శాస్త్రం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, మన దైనందిన జీవితంలో ప్రతి అడుగులో గణితం దాగి ఉందని వివరించారు. తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో గణిత శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులకు వివరించారు. రామానుజన్ వంటి మహానుభావుల జీవితం విద్యార్థులకు ఆదర్శమని, కష్టపడి సాధన చేస్తే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని చెప్పారు.
అనంతరం విద్యార్థులు అంకెలు, సంఖ్యలు, గణితపు గుర్తులు, సూత్రాల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ రకాల వినూత్న కృత్యాలు, ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. గణితాన్ని సులభంగా, సరదాగా నేర్చుకునే విధానాలను ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఒకటి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థుల కోసం ప్రవళిక పోటీలు, గణిత క్విజ్‌లు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి. నాగజ్యోతి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత మరింత పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు విశ్వనాథ్‌తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.
మొత్తానికి గణిత శాస్త్ర ప్రాముఖ్యతను చాటిచెప్పేలా, రామానుజన్ సేవలను స్మరించుకునేలా నిర్వహించిన ఈ జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

# ఆకుల మల్లేష్ షాపు కూల్చిన స్థలంలోనే దుకాణం నిర్మించి ఇవ్వాలి

- ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని కుల్చిన నిర్మాణ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి
- నియంతృత్వ పాలన సభ్య సమాజం ఖండించాలి
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటీ చందర్





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**

ఆకుల మల్లేష్ షాపు కుల్చిన స్థలంలోనే దుకణం నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చిన నిర్మాణ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్దానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష చేస్తున్న ఆకుల మల్లేష్ దంపతులకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సంఘీభావం తెలిపారు. అనంతరం బీ.ఆర్.ఎస్ శ్రేణులతోకలసి గోదావరిఖని ప్రధాన చౌరస్తలో ధర్నా చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేతల పర్వం కోనసాగుతుందన్నారు. అభివృద్ధి పేరిట దుకాణాలు కుల్చుతూ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా సామాన్యుల జీవితాలతో రోడ్డున పడేసారన్నారు. అభివృద్ధి పేరిట కమీషన్ల కోసమే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేత చేస్తున్నరన్నారు. గతంలో గాంధీనగర్, ఎన్టీపీసి లక్ష్మీ నగర్ ఓల్డ్ ఆశోక్ టాకీస్ స్దానిక చౌరస్తాలో కుల్చిన దుకణాలకు నష్టపరిహారం చెల్లించాలని, తిరిగి దుకణాలు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే కారణంగా రోడ్డున పడ్డ లలిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని వెల్లడించారు. ఆకుల లలిత న్యాయం కోసం చేస్తున్న పోరాటం ఈ ప్రాంతంలో చాలా కుటుంబాలకు జరిగిన అన్యాయానికి ప్రతినిధిగా పోరాటం చేస్తుందని ఇందుకు అందరూ సహకరించి కూల్చి వెతల కారణంగా రోడ్డున పడ్డ కుటుంబాలు లలితకు మద్దతుగా నిలిచి పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌశిక హరి గోపు అయిలయ్య యాదవ్, కౌశిక లత, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణీ, జనగామ కవిత సరోజిని, బాదే అంజలి, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, నారాయణదాసు మారుతి, పిల్లి రమేష్, మేతుకు దేవరాజ్, దొమ్మెటీ వాసు, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్, కొడి రామకృష్ణ, చింటూ, కిరన్ జీ, యాసర్ల తిమ్మెతి, కర్రి ఓదేలు , గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి దోహదపడాలి

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**

గ్రామాలలో కొత్తగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి దోహదపడాలని రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ మేరకు అంతర్గాం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన పాల్గొని ఆత్మీయంగా సన్మానించారు. అంతర్గాం మండలంలోని అంతర్గాం, గోలివాడ, బ్రాహ్మణపల్లి, ముర్మూర్, సోమనపల్లి, ఆకెన పల్లి, ఎల్లంపల్లి, అంతర్గాం టిటిఎస్ గ్రామాలలో ఉన్న కొత్త పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రజా పాలన నేపథ్యంలో ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. ఈ నేపథ్యం లోనే రైతులకు సాగు, తాగు నీరు అందించడంతోపాటు సకాలంలో పంట పండించేందుకు తగిన సహకారం అందిస్తున్నామన్నారు. అదేవిధంగా పంట దిగుబడికి సంబంధించి గిట్టుబాటు ధరను రైతులకు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులను సంపన్నులుగా చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టిందన్నారు. సన్న చిన్నకారు రైతులను సర్కారు అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. గ్రామాలలో అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలపై ముందుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే క్రమంలో కొత్తగా ఏర్పాటైన పాలకులు ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్ది ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా

# ప్రతి ఆదివారం 24 గంటలు భీమేశ్వరాలయంలో దర్శనాలు

- సమ్మక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో ఆలయ ఈవో నిర్ణయం





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

ప్రతి ఆదివారం భీమేశ్వరాలయంలో 24 గంటలు నిరంతరాయంగా భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో ఎల్ రమాదేవి తెలిపారు. సమ్మక్క సారలమ్మ దర్శనాలు ప్రారంభం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకునే భక్తులు మొదటగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామితో పాటు అనుబంధాలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ.. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆలయ ఆలయ ఈవో ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేస్తుంటారు. భక్తుల రద్దీ క్రమేనా పెరుగుతున్నడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. ఆదివారం నుండి సోమవారం రాత్రి వరకు భక్తుల సంఖ్య గణనీయంగా నమోదైంది. ఆలయ ఉద్యోగులకు స్పెషల్ డ్యూటీలు కేటాయించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమన్వయంతో సిబ్బంది విధులు నిర్వర్తించారు. దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆలయ ఈవో సూచించారు. అలాగే క్యూలైన్లలో భక్తులకు తాగునీటి సదుపాయం, ఎండ తీవ్రత నుంచి రక్షణగా టెంట్‌ల ఏర్పాటు, భక్తుల రద్దీ నియంత్రణకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
భక్తుల సౌకర్యార్థం రూ.100/- శీఘ్ర దర్శనం, రూ.300/- అతి శీఘ్ర దర్శనం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఈవో సూచించారు. స్వయంగా ఆలయానికి చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 56,691 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పాటు ఏఈఓలు జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, విజయ్ కుమార్, వెల్ది సంతోష్, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి, ఓన్నారం భాస్కర్, పురాణం వంశీమోహన శర్మ, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో పండ్లు పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**



వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి చిన్న కుమారుడు ఆదిత్య వర్ధన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము పిలుపుతో స్థానిక 5 ఇంక్లైన్ కాలనీలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిన్నారుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి పళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండా సురేష్, పోయిల రవి, కడమండ శ్రీహరి రాజు, గడ్డం ప్రశాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కాలేజీలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**




వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శరత్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి కోరారు. అదే విధంగా 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో రవీందర్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీపీతో సహా సీఐ, ఎస్ఐలు సస్పెండ్

**వరంగల్ పోలీస్ కమిషనరేట్**



గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదురావడంతో దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ డీజిపి ఉత్తర్వులు జారీ చేశారు.

# హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసన ప్రదర్శన

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 22:**



బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ వాహిని ఆధ్వర్యంలో మేడిపల్లి కూడలిలో సోమవారం రాత్రి నిరసన ప్రదర్శన చేపట్టారు. జాతీయ జెండాతో ప్రదర్శన చేపట్టిన అనంతరం మేడిపల్లి కూడలిలో బంగ్లాదేశ్ జాతీయ పతాకాన్ని దహనం చేశారు. హిందువులపై బంగ్లాదేశ్లో జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి హిందూ వాహిని ప్రతినిధులు మంథెన శివకుమార్, కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, మిట్టపల్లి సతీష్ కుమార్, ఈదునూరి చిరంజీవి, వెంకటేష్, చందనగిరి శివ, బండి అనిల్, భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కోరా, జాన్సన్ ఎ.ఎన్.సి. లలో ఘనంగా గణిత మేధా ఉత్సవం



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 22**



డిసెంబర్ 22 న జాతీయ గణిత దినోత్సవాన్ని ముగించుకోని కోరా జాన్సన్, ఎ.ఎన్.సి.పాటశాలల్లో పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి ఘనిత మంత్రికుడు శ్రీనివాస రామానుజన్ పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు గణిత ప్రతిజ్ఞ,గణిత గుణితాలు కుడికల నృత్యాలతో అలరించారు.వివిధ రకాల గణితం సంబంధి%శీ%చిన ప్రశ్నలకి విద్యార్థిని విద్యార్థులు చెప్పిన జవాబులకి ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి బహుమతి ప్రధానం చేసారు.గణిత దినోత్సవం సందర్భ%శీ%గా పాటశాలలో అన్ని తరగతుల విద్యార్తులకి గణిత యంగ్ మైండ్ పరీక్ష 2025 నీ నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకి యజమాన్య%శీ% ఆశక్తికర బహుమతులని ప్రధానం చేసారు.ఈ సందర్భ%శీ%గా సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల గణిత ప్రదర్శనలలో విద్యార్థిల నేర్పరితనాన్ని చూసి కొత్త విషయాలని ప్రదర్శించి గణితాన్ని తేలికగా ఎలా నేర్పుకోవాలో తెలిసే విధంగా ప్రదర్శించారని హర్షం వ్యక్తం చేశారు.ఇలాంటి ఆలోచనలు విద్యార్థుల్లోని మేధసు ని బయట పెట్టే విధానం ఈ కోర గణిత మేధ ఫెస్ట్ 2025 ఉందనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో తల్లితంద్రులు,ఉపాధ్యాయులు,
పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 23 2025

# అతి పిన్న వయసులో సర్పంచ్‌గిరి

- 23 ఏండ్లకే గ్రామ ప్రథమ పౌరురాలిగా రికార్డు
- కోర్కల్ గ్రామంలో వినూత్న తీర్పు ఇచ్చిన ప్రజలు

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక మండలం / కోర్కల్ గ్రామం :**
సర్పంచ్ ఎన్నికల్లో వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామ ప్రజలు రాజకీయ విశ్లేషకులకే కాదు, స్థానికంగా కూడా అందరినీ ఆశ్చర్యపరిచే వినూత్నమైన తీర్పు ఇచ్చారు. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ, గ్రామస్తులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించి స్వతంత్ర అభ్యర్థి వైపు మొగ్గు చూపారు.
ఈ ఎన్నికల్లో కేవలం 23 ఏండ్ల వయసులోనే పూదరి రమ్యకృష్ణ అనిల్ ను తమ సర్పంచ్‌గా ఎన్నుకుని, మండలంలోనే అతి చిన్న వయసు సర్పంచ్‌గా నిలిపారు. దీంతో ఆమె పేరు గ్రామం దాటి నియోజకవర్గం అంతటా చర్చనీయాంశమైంది.
పది మంది అభ్యర్థుల మధ్య గట్టి పోటీ
కోర్కల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో మొత్తం 10 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు, రాజకీయ అనుభవం ఉన్నవారు కూడా పోటీలో ఉన్నారు.
అయినా గ్రామ ప్రజలు యువతపై విశ్వాసం ఉంచి, సేవాభావం, నిజాయితీనే కొలమానంగా తీసుకుని రమ్యకృష్ణ అనిల్‌కు పట్టం కట్టారు.
ఓట్ల వివరాలు %-% స్పష్టమైన ప్రజాతీర్పు
కోర్కల్ గ్రామంలో మొత్తం 10 వార్డులు, సుమారు 1,400 ఓట్లు ఉన్నాయి.
ఎన్నికల్లో 1,229 ఓట్లు పోలింగ్ నమోదు కాగా, 157 ఓట్ల మెజారిటీతో పూదరి రమ్యకృష్ణ అనిల్ ఘన విజయం సాధించారు.
ఈ ఫలితం గ్రామ ప్రజలు యువ నాయకత్వాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారనే విషయాన్ని స్పష్టంగా చాటింది.
సేవే ధ్యేయంగా రాజకీయ ప్రవేశం
ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్థిక వనరులతో ప్రచారం నిర్వహించినా,
స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన రమ్యకృష్ణ అనిల్ సాదాసీదా ప్రచారం,
ప్రజలతో నేరుగా సంభాషణ,



గ్రామ అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచనలతో ప్రజల మనసు గెలుచుకున్నారు.
ప్రజాప్రతినిధులుగా ఇప్పటికే పని చేసిన వారితో పోటీ పడి,
ప్రజాశీర్వాదంతో గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్నిక కావడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.
సొంతూరికి సేవ చేయాలనే లక్ష్యం
సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం పూదరి రమ్యకృష్ణ అనిల్ మాట్లాడుతూ,
"తాను పుట్టి పెరిగిన ఊరికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ప్రజాక్షేత్రంలోకి వచ్చాను"
అని తెలిపారు.



గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.
సేవాభావంతో ముందుకొచ్చిన కర్ర హరిన్‌రెడ్డి
సర్పంచ్ ఎన్నికల సమయంలో తమకు గ్రామ వాస్తవ్యులు, సేవావాది కర్ర హరిన్‌రెడ్డి నుంచి నిండు మనసుతో సహకారం లభించిందని రమ్యకృష్ణ అనిల్ వెల్లడించారు.
తన తండ్రి జ్ఞాపకార్థంగా హరిన్‌రెడ్డి కోర్కల్ గ్రామంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.
లక్ష్మీనర్సింహాస్వామి కోర్కల్ ఆలయ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతూ,
గ్రామంలో విద్య, వైద్యం రంగాలకు విశేషంగా సాయం చేస్తున్నారు.
సామాజిక సేవల్లో ముందుండే నాయకత్వం
గ్రామంలో ఎవరి కుటుంబంలో మరణం సంభవించినా,
ఆ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు.
అలాగే గ్రామంలోని దేవాలయాలకు రూ.లక్ష చొప్పున విరాళాలు అందించి సేవాభావాన్ని చాటుకున్నారు.
ప్రజల ఆశీర్వాదమే నా బలం
"కర్ర హరిన్‌రెడ్డి సహకారం, ప్రోత్సాహం, ఆశీర్వాద బలంతోనే నేను సర్పంచ్‌గా గెలిచాను" అని రమ్యకృష్ణ అనిల్ వినమ్రంగా పేర్కొన్నారు.
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం
తమను ఆదరించి, ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించిన ప్రతి గ్రామస్తుడికి రుణపడి ఉంటానని,
ప్రజలకు చక్కటి సేవలందిస్తూ,
ప్రజాక్షేత్రంలో నిత్యం అందుబాటులో ఉండే సర్పంచ్‌గా పని చేస్తానని పూదరి రమ్యకృష్ణ అనిల్ స్పష్టం చేశారు.

# చిన్ననాటి స్నేహానికి చిరునవ్వుల జ్ఞాపకం

- నూతన వస్త్ర అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా పదవ తరగతి స్నేహితులు

**తెలుగు వెలుగు ప్రతినిధి రేగొండ డిసెంబర్ 22 %-**
%ములుగు జిల్లా రాజేశ్వరరావుపల్లి, జూబ్లీనగర్‌కు చెందిన సనుగోజు మాధవి - కృష్ణమూర్తి దంపతుల కుమార్తె శాన్విత నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం చిన్ననాటి స్నేహానికి మరో మధుర జ్ఞాపకంగా నిలిచింది. కుటుంబ సభ్యులు ఎంతో ఘనంగా నిర్వహించిన ఈ వేడుకకు, కృష్ణమూర్తి పదవ తరగతి చదువుకున్న స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.
సంవత్సరాలు గడిచినా చెక్కుచెదరని స్నేహబంధానికి నిదర్శనంగా, అప్పటి పాఠశాల మిత్రులంతా ఒకే వేదికపై కలుసుకోవడం అందరి మనసులను హత్తుకుంది. చిన్నారి శాన్వితను ఆశీర్వదిస్తూ, ఆమె భవిష్యత్ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్నేహం అంటే మాటల్లో కాదు.. చేతల్లో



కనిపించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటి చెప్పింది.
నూతన వస్త్రధారణలో చిన్నారి ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, స్నేహితుల సమూహ హాజరు వేడుకకు మరింత ఆహ్లాదాన్ని జత చేసింది. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ, పరస్పరం పలకరించుకోవడం కార్యక్రమానికి ఉత్సాహాన్ని నింపింది. స్నేహం, ఆప్యాయత, అనుబంధాలకు ఈ వేడుక నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని హాజరైనవారు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో
బి.శ్రీనివాస్, వి.శివకృష్ణ, ఎం.శ్రీకాంత్, జి.ప్రవీణ్, ఓ.స్వప్న, ఎం.రాజు, కే.అరుణ్, ఎన్.శరత్, కే.భాగ్యలక్ష్మి, టీ.పరమేష్,
ఎం.సందీప్,
జి.రజినీకాంత్ (సర్పంచ్), బి.సతీష్, బి.లావణ్య, బెజ్జంకి సతీష్, ఎం.ఓదెలు, ఏ.అనిల్, ఎం.స్వర్ణలత, బి.ప్రవళిక, జి.సమత, ఎం.కవిత, సిహెచ్.కిరణ్, ఈ.స్వప్న, వి.రామకృష్ణ, వి.సతీష్, జి.శ్రీకాంత్, ఇప్పకాయల సాగర్, పి.రజిత, సిహెచ్.రాజు, వి.రమాదేవి, ఎం.రజినీకాంత్, అంకం రమేష్, నర్మద తదితరులు పాల్గొన్నారు.
సర్పంచ్ - వార్డు సభ్యులకు ఘన సన్మానం
ఈ సందర్భంగా స్నేహబంధాన్ని మరింత బలపరుస్తూ, ప్రజాసేవలో అడుగుపెట్టిన మిత్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ



మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన రజనీకాంత్ ఫస్ట్ విడత ఎన్నికల్లో సర్పంచ్‌గా ఘన విజయం సాధించడంతో, ఆయనను స్నేహితులు శాలువాతో సత్కరించి అభినందించారు.
అలాగే రాయపల్లి గ్రామానికి చెందిన అంకం రమేష్ వార్డు సభ్యుడిగా గెలుపొందిన సందర్భంగా ఆయనకు కూడా సన్మానం నిర్వహించారు.
ప్రజాప్రతినిధులుగా గ్రామాభివృద్ధికి కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.
స్నేహం నుంచి సేవ వరకు సాగిన ఈ కార్యక్రమం, అనుబంధాల విలువను మరోసారి చాటిచెప్పిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# మల్లన్నపల్లి గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 22**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా ప్రమాణస్వీకారం చేసి ప్రజాస్వామ్య పండుగకు అద్దం పట్టింది. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యంగా పనిచేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. గ్రామ భవిష్యత్తును మరింత బలోపేతం చేసే దిశగా ఐక్యతతో ముందుకు సాగుతామని వెల్లడించారు.





ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా పసునూటి శ్రీనివాస్, ఉపసర్పంచ్‌గా కణుకుల తిరుపతి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాలు, విద్యుత్ సమస్యలు, పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.అలాగే గ్రామంలోని వివిధ వార్డులకు ఎన్నికైన సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు.
వార్డు సభ్యుల వివరాలు:
2వ వార్డు: ఈద కుమార్
3వ వార్డు: కళాలి వనక్క
4వ వార్డు: పసునూటి దేవేంద్ర
5వ వార్డు: తోటరాజు
6వ వార్డు: ముప్పిడి కనక లక్ష్మి
7వ వార్డు: ఏనుగు శ్రావణి
8వ వార్డు: చల్ల మోహన్ రెడ్డి
అదేవిధంగా గ్రామ పాలనకు మరింత బలం చేకూర్చేలా కోఆప్షన్ సభ్యులుగా వేముల రాజిరెడ్డి, ఆకుల రాయమల్లు, తూముల పద్మలు ప్రమాణస్వీకారం చేశారు. వీరి అనుభవం గ్రామ పాలనకు దోహదపడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు అందరూ సహకరించాలని నూతన పాలకవర్గం కోరింది.
సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తాం. మల్లన్నపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం" అని అన్నారు. ఉపసర్పంచ్ కణుకుల తిరుపతి కూడా మాట్లాడుతూ, గ్రామంలో సామాజిక సమానత్వం, సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం కృషి చేస్తామని తెలిపారు.
మొత్తానికి మల్లన్నపల్లి గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారంతో అభివృద్ధి ఆశలు చిగురించాయి. గ్రామాన్ని ఐక్యతతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు, పాలకవర్గం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కొలువుదీరిన కనగర్తి గ్రామ పాలకవర్గం

- గ్రామ ప్రథమ పౌరుడిగా రామంచ సంపత్ ప్రమాణస్వీకారం
- పార్టీలకతీతంగా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు - నూతన సర్పంచ్ సంకల్పం

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట : డిసెంబర్ 22**
ఇల్లందకుంట మండల పరిధిలోని కనగర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం సోమవారం అధికారికంగా కొలువుదీరింది. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.
రాజ్యాంగ విధేయతతో ప్రమాణం చేసిన సర్పంచ్
గ్రామ పంచాయతీ ప్రథమ పౌరుడిగా రామంచ సంపత్ ఈ విధంగా ప్రమాణం చేశారు:
"శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని, భారతదేశ



సార్వభౌమత్వం, ఏకత్వాన్ని కాపాడుతానని, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం%-%2018 మరియు దాని కింద రూపొందించిన నియమావళి ప్రకారం నా విధులు, బాధ్యతలను భయం, పక్షపాతం లేకుండా, నిష్ఠ, నిజాయతీతో నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నాను"
అనంతరం ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కూడా తమ తమ పదవులకు ప్రమాణం చేశారు.
ప్రజల గెలుపే నా గెలుపు %-% సర్పంచ్ సంపత్
ప్రమాణస్వీకార అనంతరం నూతన సర్పంచ్ రామంచ సంపత్ మాట్లాడుతూ,
"సర్పంచ్‌గా నా గెలుపు నాది కాదు%ా% ఇది కనగర్తి గ్రామ ప్రజల గెలుపు. నన్ను ముందుంచి మీరంతా దగ్గరుండి గెలిపించారు. ఈ ఘనత



మొత్తం గ్రామ ప్రజలకే చెందుతుంది"
అని స్పష్టంగా పేర్కొన్నారు.
గ్రామ ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని తాను ఎప్పటికీ మర్చిపోనని,
ఈ రుణాన్ని మాటలతో కాదు పనులతో తీర్చుకుంటానని హామీ ఇచ్చారు.
గ్రామం గర్వపడేలా పనిచేస్తా
"మీ బిడ్డ సర్పంచ్‌గా చాలా చక్కగా పనిచేస్తున్నాడు%ా% ఊరిని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నాడు అని మీరు గర్వంగా ఇతర గ్రామాల వారికి చెప్పుకునేలా పని చేస్తాను"
అని సర్పంచ్ సంపత్ భావోద్వేగంగా వెల్లడించారు.
గ్రామ అభివృద్ధే ధ్యేయంగా, ప్రతి సమస్యను ప్రజలతో చర్చించి పరిష్కార మార్గాలు వెతుకుతామని చెప్పారు.
పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యం
కనగర్తి గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా పని చేస్తానని సర్పంచ్ సంపత్ మరోసారి స్పష్టం చేశారు.
గ్రామంలో మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.
గ్రామ ప్రజల ఆశలు %-% ఆకాంక్షలు
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ,
నూతన సర్పంచ్‌తో పాటు పాలకవర్గం మొత్తం సమన్వయంతో పనిచేసి కనగర్తిని అభివృద్ధి బాటలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.
ప్రజలతో నిత్యం మమేకమై, అందుబాటులో ఉండే పాలన అందించాలని కోరారు.
ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం
ప్రమాణస్వీకార కార్యక్రమం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళల సమక్షంలో ప్రశాంతంగా, ఉత్సాహంగా జరిగింది.
నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టడంతో గ్రామంలో కొత్త ఆశలు చిగురించాయి.

# కృష్ణవేణి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు






**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 22:**
గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవంను పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా



పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాలను సమర్పించి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదంతరం ప్రతి విద్యార్థులు చేసిన గణిత ప్రయోగాత్మక ప్రయోగాలను వీక్షించారు.
డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గణితం ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఇంతటి మహోన్నతమైన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఒంటరి మహిళపై అత్యాచార యత్నం

- బీహార్‌కు చెందిన ఇద్దరు యువకుల అరెస్ట్

:మహిళ ఒంటరిగా కనిపిస్తే చాలు... కామాంధులు రెచ్చిపోతున్నారు. వయసుతో సంబంధం లేకుండా వారిపై దారుణానికి పాల్పడుతున్నారు. ఎన్ని కఠిన శిక్షలు అమలు చేస్తున్నా కూడా ఇలాంటి అకృత్యాలు ఆగడం లేదు. నిత్యం ఎక్కడో చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, మహబూబాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. రైస్ మిల్లులో పని చేస్తున్న మహిళపై బీహార్‌కు చెందిన యువకులు అసభ్యకరంగా ప్రవర్తించారు. ఇనుగుర్తి మండల పరిధిలోని ఓ రైస్ మిల్లులో దారుణం చోటు చేసుకుంది. ఓ మహిళ రైస్ మిల్లులో పని చేస్తుంటుంది. అయితే ఇటీవల ఆ మహిళ మిల్లులో పని చేస్తుండగా.. బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు ఆమెపై కన్నేశారు. ఒంటరిగా ఉన్న సమయంలో రైస్ మిల్‌లోకి చొరబడి ఆమెపై అత్యాచార యత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా షాకైన ఆ మహిళ తీవ్రంగా ప్రతిఘటించింది. ఎలాగోలా వారి నుంచి తప్పించుకుని స్థానికులకు విషయం తెలియజేసింది. స్థానికులు వారిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు..కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 23 2025

## వెల్మకన్నే గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన రావుల స్వప్న

» గ్రామ అభివృద్దే తమ లక్ష్యం



**గట్టుప్పల డిసెంబరు22.కలమే నా ఆయుధం**
వెల్మకన్నే గ్రామ సర్పంచ్ గా రావుల స్వప్న రమేష్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.సర్పంచ్ ఉప సర్పంచ్ నూతన పాలకవర్గంతో డిప్యూటీ తహశీల్దార్ సుకన్య ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ రావుల స్వప్న రమేష్ మాట్లాడుతూ వెల్మకన్నే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్థానాని తెలిపారు.సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు.,ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## అనంతరావుపల్లి గ్రామ సర్పంచ్ గా దామనమైన సులోచన ప్రమాణ స్వీకారం




**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన అనంతరావుపల్లి గ్రామ సర్పంచ్ గా దామనమైన సులోచన మల్లేశం. సోమవారం సర్పంచ్ ఉప సర్పంచ్ బైరం రమేష్ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ గా దామనమైన సులోచన మల్లేశం .పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పంచాయతీ సెక్రటరీ జ్యోతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చిన్న కొండూరు గ్రామ నూతన పాలకవర్గానికి సన్మానం

» ఎరుకల రాందాస్ గౌడ్ శ్రీ రామలింగేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు



**గట్టుప్పల.డిసెంబర్22.కలమే నా ఆయుధం**
చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు రామలింగేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు ఎరుకల రామదాసు గౌడ్ ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ఎరుకల రాందాస్ గౌడ్ మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కు మీ సహాయ సహకారాలు అందించాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య, వార్డ్ మెంబర్స్, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి దోర్నాల నరేష్, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు మహిళలు యువకులు దేవాలయ కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అహ్మదిపుర్ గ్రామ సర్పంచ్ గా బ్యాగరీ ప్రభాకర్ .పదవీ బాధ్యతలు




**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బ్యాగరీ ప్రభాకర్. సోమవారం గజ్వేల్ ఎమ్మార్వో స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి వార్డ్ మెంబర్లు చే ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ గా బ్యాగరీ ప్రభాకర్.పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పంచాయతీ సెక్రటరీ కుమార్ స్వామి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భుర్గుపల్లి గ్రామ సర్పంచ్ గా వెంకటలక్ష్మి సత్తయ్య ప్రమాణ స్వీకారం



**గజ్వేల్ డిసెంబర్ 22,కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం భుర్గుపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన భుర్గుపల్లి గ్రామ సర్పంచ్ గా వెంకటలక్ష్మి సత్తయ్య ఉప సర్పంచ్ గడీల కిషోర్ రెడ్డి వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ గా చెలి మేటి వెంకటలక్ష్మి సత్తయ్య పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పంచాయతీ సెక్రటరీ గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ ,చెలి మేటి రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మసాగర్ మండలం, పెద్ద పెండ్యాల గ్రామసర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన తోట నాగరాజు ప్రామాన స్వీకారం

– కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.




**కలమే నా ఆయుధం జనగాం జిల్లా**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజల నమ్మకంతో గ్రామసర్పంచ్‌గాఎన్నికైన తోట నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు గ్రామాభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా తోట నాగరాజు పనిచేస్తున్నారని అన్నారు తోట నాగరాజు గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తనను ఎప్పుడు కలిసి నిధులు మంజూరు కోరుతారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పాలనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పంచాయితీ వ్యవస్థను బలోపేతం చేస్తోందని గ్రామాలకు నేరుగా నిధులు అభివృద్ధి కార్యక్రమాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు పెద్ద పెండ్యాల గ్రామ అభివృద్ధికి అవసరమైన సెంట్రల్ లైటింగ్ రహదారులు తాగునీరు డ్రైనేజీ సంక్షేమ పథకాల అమలులో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్లాలని ఎంపీ సూచించారు రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో ఇంతే ఉత్సాహంతో ప్రతి ఒక్కరు పనిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు అనంతరం ఎంపీ డా.కడియం కావ్య అద్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామసర్పంచ్ తోట నాగరాజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు ఈ నేపథ్యంలో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టెంకంపేట గ్రామ సర్పంచ్ గా ఎడెల్లి వాసుదేవ్ ప్రమాణ స్వీకారం



**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా రాయప్రోలు మండలం టెంకంపేట గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఎడెల్లి వాసుదేవ్ ఉప సర్పంచ్ దర్శనం బాబు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం గ్రామ సర్పంచ్ గా ఎడెల్లి వాసుదేవ్ పదవీ బాధ్యతలను స్వీకరించారు

## పిడిచేడు గ్రామ సర్పంచ్ గా పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి ప్రమాణ స్వీకారం




**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచేడు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి ఉప సర్పంచ్ బినమైన రాధిక వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం గ్రామ సర్పంచ్ గా పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పంచాయతీ సెక్రటరీ కల్పన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ , నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పాల్గొన్నారు

## సింగాటం గ్రామ సర్పంచ్ గా శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం



**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన సింగాటం గ్రామ సర్పంచ్ గా పాటిమిది శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ అందోల్ నరసింహులు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ గా పాటిమిది శ్రీనివాస్ గౌడ్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పంచాయతీ సెక్రటరీ నరేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దాచారం గ్రామ సర్పంచ్ గా చేతి రెడ్డి చెన్నారెడ్డి ప్రమాణ స్వీకారం




**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాచారంగ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన చేతి రెడ్డి చెన్నారెడ్డి ఉప సర్పంచ్ తుమ్మ ఊర్మిల వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం గ్రామ

## అహ్మదిపుర్ గ్రామ సర్పంచ్ గా బ్యాగరీ ప్రభాకర్ .పదవీ బాధ్యతలు



**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బ్యాగరీ ప్రభాకర్. సోమవారం గజ్వేల్ ఎమ్మార్వో స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి వార్డ్ మెంబర్లు చే ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ గా బ్యాగరీ ప్రభాకర్.పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పంచాయతీ సెక్రటరీ కుమార్ స్వామి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొల్గుర్ గ్రామ సర్పంచ్ గా గొడుగు జ్యోతి ప్రమాణ స్వీకారం




**గజ్వేల్ డిసెంబర్ 22, కలమే నా ఆయుధం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గుర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన కొల్గుర్ గ్రామ సర్పంచ్ గా గొడుగు జ్యోతి స్వామి ఉప సర్పంచ్ లక్ష్మణ్ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ గా గొడుగు జ్యోతీ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పంచాయతీ సెక్రటరీ శైలేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక పాత్ర

– పిడ్చేడ్ గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డి కీ సన్మానం.



**గజ్వేల్ డిసెంబర్ 22,కలమే నా ఆయుధం**
గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లు కీలక పాత్ర అని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు పిలుపునిచ్చారు పిడ్చేడ్ గ్రామ సర్పంచ్ గజ్వేల్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు అశోక్ రెడ్డి సన్మానించి మాట్లాడుతూ అడ్వకేట్ గా బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా గజ్వేల్ కోర్ట్ ఏజిపి గా అనుభవం ఉన్న మంచి నాయకుడు అశోక్ రెడ్డి సర్పంచ్ గా ఎన్నుకోవడం అభినందనీయం అని ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు,తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా రేపటి భవిష్యత్తు అయిన బాలల హక్కులను పరిరక్షించేందుకు సర్పంచ్ లు గ్రామ బాలల రక్షణ కమిటీ చైర్మన్ గా బాలల హక్కుల పరిరక్షణ,బాల్యవివాహాలు,బల కార్మికులు లేని సమాజం, అందరికీ విద్యా వంటి అన్ని రంగాలలో గ్రామందివృధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాటోజీ నరసింహ్మ చారి, పవన్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456